



# తెహల్కా
ప్రతి వార్త సంచలనం






హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 247 గురువారం 8 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-


# యాదాద్రి ప్లాంట్ పై హరీశ్‌కు భట్టి సవాల్

## రూ.40,000 కోట్ల భారం ఎవరిదని ప్రశ్న!

**బొగ్గు లింకేజీ లేకుండానే ప్లాంట్ కట్టి ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని భట్టి ఆరోపణ**

**గరిష్ఠ డిమాండ్ ఉన్నా రాష్ట్రంలో కరెంట్ కోతలు లేవని వెల్లడి**

**జెన్‌కో, ట్రాన్స్‌కోల ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన డిప్యూటీ సీఎం**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభు త్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించా లని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, 2లో..




## ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక..



# రెండు డీఏలు విడుదల

**ఉద్యోగులకు రెండు పెండింగ్ డీఏలు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం**

**మొత్తం 6.37 శాతం పెరగనున్న కరువు భత్యం**

**అక్టోబర్ జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపు**

దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన ర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందిం చింది. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరవు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం నుంచి మిగతా2లో

# నా వీడియోలను మార్ఫింగ్ చేశారు



- తనపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని చామల ఆరోపణ
- బీఆర్ఎస్ అక్రమాస్తులు బయటపెడుతున్నందుకే ఈ దాడి అని వ్యాఖ్య
- వీడియోలు మార్ఫింగ్ చేసిన వారిపై కేసులు పెడతానని హెచ్చరిక

తెలంగాణలో అధికార, ప్రతి పక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. తాజాగా, తనపై బీఆర్ ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం 2లో



## త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం

**-బీజేపీ తనకు ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్న కేంద్ర మంత్రి**

**-ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని వ్యాఖ్య**

**-పదవుల కోసం పాకులాడే వ్యక్తి కాదని వెల్లడి**

**-కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి డ్రామాలని విమర్శ**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించ నున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు ఎన్నో పదవులు, అవ కాశాలు ఇచ్చిందని చెప్పారు. తాను పదవులమిగతా2లో



## శిశువు వైద్యం కోసం మంత్రిని ఆశ్రయించిన దంపతులు.. అండగా నిలిచిన కోమటిరెడ్డి

**బధిర దంపతుల బిడ్డ వైద్యానికి మంత్రి కోమటిరెడ్డి చేయూత**

**తక్షణ సాయంగా రూ. 2 లక్షల ఆర్థిక సహాయం**

**చిన్నారి సర్జరీ ఖర్చు మొత్తం భరిస్తానని హామీ**

తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. పుట్టుకతో మాట, వినికిడి లోపంతో బాధపడుతున్న నవజాత శిశువు వైద్యం కోసం ఓ నిరుపేద బధిర దంపతులకు ఆయన రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందించారు. చికిత్సకు అయ్యే పూర్తి ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చి వారికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఫణిగిరి గ్రామానికి చెందిన జంపాల మహేశ్ కుమార్, రజిత దంపతులు పుట్టుకతోనే మూగ, బధిరులు. ఇటీవల వారికి జన్మించిన శిశువుకు కూడా ఇదే సమస్య ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. చిన్న మిగతా2లో



## అణువుల రహస్యాన్ని ఛేదించిన పరిశోధన

## ఇద్దరు శాస్త్రవేత్తలకు కెమిస్ట్రీ నోబెల్

- రసాయన శాస్త్రంలో 2026 సంవత్సరానికి నోబెల్ బహుమతి ప్రకటన
- ఫ్రాన్స్ శాస్త్రవేత్త హెన్రీ కగన్, జపాన్ శాస్త్రవేత్త కెన్సో సోయ్‌లకు పురస్కారం
- అణువుల అసమానత, స్వీయ ఉత్ప్రేరణపై పరిశోధనలకు ఈ గౌరవం
- ఔషధాలు, పరిమళాల తయారీలో కీలకం కానున్న ఈ ఆవిష్కరణలు

రసాయన శాస్త్రంలో, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 2026 నోబెల్ బహుమతిని ఇద్దరు శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. ఫ్రాన్స్‌లోని పారిస్-సడ్ విశ్వవిద్యాలయానికి చెందిన హెన్రీ బి. కగన్, జపాన్‌లోని టోక్యో యూనివర్సిటీ ఆఫ్ సైన్స్‌కు చెందిన కెన్సో సోయ్‌లకు ఈ గౌరవం మిగతా2లో

# సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో మంటలు



- సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం
- యాదాద్రి జిల్లా బీబీనగర్ సమీపంలో ఘటన
- బ్రేక్ లైనర్, చక్రం రాపిడితో చెలరేగిన మంటలు
- ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని వెల్లడి
- మరమ్మతుల తర్వాత రైలు తిరిగి ప్రయాణం

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సమీపంలో బుధ వారం ఉదయం సిర్పూర్-కాగజ్ నగర్ వెళుతున్న రైలులో స్వల్ప అగ్నిప్ర మాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో ప్రయాణికులు ఒక్క సారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే, రైల్వే సిబ్బంది అప్రమ త్తతో వ్యవహరించడంతో ప్రమా దం తప్పింది. వివరాల్లోకి వెళితే, రైలు బీబీనగర్ స్టేషన్ సమీపానికి చేరుకుంటున్న క్రమంలో, ఒక బోగీ చక్రానికి బ్రేక్ లైనర్‌లు పట్టేయడంతో ఏర్పడిన రాపిడి వల్ల పొగలు, మంటలు మిగతా2లో




## ఎస్సీ రోస్టర్‌లో మార్పులు చేస్తే ఉద్యమిస్తాం

- ఎస్సీ రోస్టర్‌లో మార్పులను వ్యతిరేకిస్తామన్న మంద కృష్ణ
- మాదిగలకు 14 శాతం వాటా కల్పించాలని డిమాండ్
- సీఎం రేవంత్ హామీ అమలు చేయాలని కోరిన మంద కృష్ణ
- విద్యారంగానికి 15 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్
- మార్చిలో 'ఛలో హైదరాబాద్' నిర్వహణకు నిర్ణయం

# యాదాద్రి ప్లాంట్‌పై హరీశ్‌కు భట్టి సవాల్

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. బొగ్గు సరఫరాకు సరైన ఏర్పాట్లు చేయకుండానే ప్లాంట్‌ను నిర్మించి రాష్ట్ర ప్రజలపై రూ.40,000 కోట్ల భారం మోపారని ఆరోపించారు. ఈ తప్పిదాలకు ఎవరు బాధ్యత వహించాలని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరిందని తెలిపారు. ఇంతటి డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తోందని స్పష్టం చేశారు. వాస్తవాలు ఇలా ఉంటే, ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేయడం సరికాదన్నారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు ఇలా బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం తగదని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి నుంచి బొగ్గు లింకేజీ ఇస్తామని హామీ ఇచ్చి యాదాద్రి ప్లాంట్‌ను ప్రారంభించిందని, కానీ ప్లాంట్‌కు అవసరమైన జీ9 గ్రేడ్ బొగ్గు సింగరేణిలో అందుబాటులో లేదని భట్టి గుర్తుచేశారు. సింగరేణి నుంచి 7 మిలియన్ టన్నులు, మిగిలింది దిగుమతి చేసుకుంటామని ఒప్పందాలు చేసుకున్నా, బీఆర్ఎస్ హయాంలో వాటిని నెరవేర్చలేదని విమర్శించారు. బొగ్గు అనుసంధానం లేకుండానే ప్లాంట్‌ను నిర్మించారా లేదా అనే దానిపై హరీశ్‌రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేసి మూడు యూనిట్లను ప్రారంభించిందని భట్టి వివరించారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలను ప్రైవేటీకరిస్తారంటూ వస్తున్న వార్తలను ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు విద్యుత్ అంశంపై రాద్ధాంతం చేస్తున్నాయని, తమ ప్రభుత్వానికి ప్రజా ప్రయోజనాలే ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుక..

దసరా పండుగ ముందు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. పెండింగ్‌లో ఉన్న రెండు విడతల కరవు భత్యాన్ని (డీఏ) మంజూరు చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 1వ తేదీన జరిగిన మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులను వెలువరించింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2024 జనవరి 1 నుంచి డీఏ 33.67 శాతం నుంచి 37.31 శాతానికి, 2024 జులై 1 నుంచి 40.04 శాతానికి పెరగనుంది. దీంతో ఉద్యోగుల డీఏ మొత్తం 6.37 శాతం పెరిగినట్లయింది. పెరిగిన డీఏను అక్టోబరు నెల వేతనంతో కలిపి చెల్లించనున్నారు. అంటే నవంబరు 1వ తేదీన ఈ మొత్తం ఉద్యోగుల ఖాతాల్లో జమ కానుంది. 2024 జనవరి నుంచి 2026 సెప్టెంబర్ వరకు పేరుకుపోయిన బకాయిలను జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) ఖాతాల్లో జమ చేస్తారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పరిధిలోకి వచ్చే వారికి ఈ బకాయిలను విడతల వారీగా చెల్లించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఖజానాపై ఏటా సుమారు రూ. 2,500 కోట్ల అదనపు భారం పడనుందని అంచనా. కేవలం బకాయిల చెల్లింపు కోసమే దాదాపు రూ. 6,174 కోట్లు అవసరమవుతాయి. తాజా పెంపుతో రాష్ట్రంలోని సుమారు 7 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, ఇతర అర్హత కలిగిన సిబ్బంది లబ్ధి పొందనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు, ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే వెల్లడించారు.

# శిశువు వైద్యం కోసం మంత్రిని ఆశ్రయించిన దంపతులు..

తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. పుట్టుకతో మాట, వినికిడి లోపంతో బాధపడుతున్న నవజాత శిశువు వైద్యం కోసం ఓ నిరుపేద బధిర దంపతులకు ఆయన రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందించారు. చికిత్సకు అయ్యే పూర్తి ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చి వారికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఫణిగిరి గ్రామానికి చెందిన జంపాల మహేశ్ కుమార్, రజిత దంపతులు పుట్టుకతోనే మూగ, బధిరులు. ఇటీవల వారికి జన్మించిన శిశువుకు కూడా ఇదే సమస్య ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. చిన్న వయసులోనే సర్జరీ చేస్తే బిడ్డకు మాట, వినికిడి వచ్చే అవకాశం ఉందని, అయితే అందుకు లక్షల్లో ఖర్చవుతుందని తెలిపారు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఆ దంపతులు హైదరాబాద్‌లో మంత్రి కోమటిరెడ్డిని ఈరోజు కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. వారి పరిస్థితికి చలించిపోయిన మంత్రి, చిన్నారిని చేతుల్లోకి తీసుకుని వారికి ధైర్యం చెప్పారు. తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం వెంటనే రూ. 2 లక్షల రూపాయల సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "మీ చిన్నారి గురించి ఆందోళన వద్దు. ఆ బిడ్డకు మాటలు వచ్చేలా చేసే బాధ్యత నాది. మీకు ఎలాంటి సహాయం కావాలన్నా నేనున్నాను" అని వారికి భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, మెరుగైన శస్త్రచికిత్స కోసం ప్రత్యేక వైద్యులతో తానే స్వయంగా మాట్లాడతానని హామీ ఇచ్చారు. మంత్రి హామీతో ఆ దంపతులు భావోద్వేగానికి గురై కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న మంత్రి కోమటిరెడ్డిని స్థానికులు ప్రశంసించారు.

# త్వరలో బీజేపీలో కీలక పదవి అంటూ ప్రచారం

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు త్వరలో తెలంగాణ బీజేపీలో కీలక బాధ్యతలు అప్పగించనున్నారనే ప్రచారం జరుగుతున్న వేళ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ తనకు ఎన్నో పదవులు, అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. తాను పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని, కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్.. కేసీఆర్ భూ వివాదాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పడం అంతా డ్రామానేనని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్‌కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై పోరాడే సత్తా బీఆర్ఎస్‌కు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు. ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ సహా విపక్షాలు చేస్తున్న విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. 'ఓట్ చోరీ, సీట్ చోరీ' పేటెంట్ కాంగ్రెస్‌కే ఉందని ఆరోపించారు. 1946లో కాంగ్రెస్ పీసీసీలన్నీ సర్దార్ పటేల్ ప్రధాని కావాలని ప్రతిపాదించినా.. నెహ్రూను ప్రధాని చేశారని విమర్శించారు. దేశంలో బోగస్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్సే చెప్పిందని, ఇప్పుడు వాటిని తొలగిస్తుంటే ఎందుకు అభ్యంతరం చెబుతోందని ప్రశ్నించారు. ప్రధాని మోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబం, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాలు ఆయనకు అవసరం లేదని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మోదీ పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు చెప్పే మాటలు నమ్మి యువత మోసపోవద్దని బండి సంజయ్ సూచించారు. 2014కు ముందు, ఇప్పటి భారత్‌ను పోల్చి చూడాలని కోరారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ సంస్థ అని, అది బీజేపీ జేబు సంస్థ కాదన్నారు. రాజ్యాంగ సంస్థను బదనాం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అపాయింట్‌మెంట్ తీసుకోవాలని రాహుల్ గాంధీకి సూచించారు. వందల మందితో వెళ్లి దాడి చేస్తే పోలీసులు అడ్డుకోక ఏం చేస్తారని ప్రశ్నించారు. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమన్నారు. తెలంగాణలో అక్రమ చొరబాటుదారుల ఓట్లపై కూడా బండి సంజయ్ ఆరోపణలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోనే 30 వేలకు పైగా రోహింగ్యాల ఓట్లు ఉన్నాయని అన్నారు.

# నా వీడియోలను మార్ఫింగ్ చేశారు

తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. తాజాగా, తనపై బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా వేదికగా ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులపై తాను వ్యతిరేకంగా మాట్లాడినట్లు తన వాయిస్‌ను, వీడియోలను ట్యాంపరింగ్ చేసి సర్క్యులేట్ చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన చామల... బీఆర్ఎస్ నేతల పదేళ్ల అక్రమాస్తులను తాను బయటపెడుతున్నందుకే ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. "బీఆర్ఎస్ నేతల అవినీతిని ప్రశ్నిస్తున్న ందుకే నాపై కక్షగట్టి మార్ఫింగ్ వీడియోలతో దాడి చేస్తున్నారు. ఈ కుట్రల వెనుక ఉన్న వారి పై కచ్చితంగా కేసులు పెడతాను" అని ఆయన హెచ్చరించారు. ఈ ఘటన పై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ కూడా స్పందించారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిపై మార్ఫింగ్ వీడియోలు సృష్టించిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు. తెలంగాణ రాజకీయాల్లో మార్ఫింగ్ వీడియోల వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.



# అణువుల రహస్యాన్ని ఛేదించిన పరిశోధన..

రసాయన శాస్త్రంలో, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 2026 నోబెల్ బహుమతిని ఇద్దరు శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. ఫ్రాన్స్‌లోని పారిస్-సడ్ విశ్వవిద్యాలయానికి చెందిన హెన్రీ బి. కగన్, జపాన్‌లోని టోక్యో యూనివర్సిటీ ఆఫ్ సైన్స్‌కు చెందిన కెన్సో సోయ్‌లకు ఈ గౌరవం దక్కింది. అసమాన సేంద్రియ సంశ్లేషణలో నాన్-లీనియర్ ఎఫెక్ట్స్, స్వీయ ఉత్ప్రేరణ (ఖబ్‌శీఘ్రశ్రీఎంఅం) వంటి కీలక ప్రక్రియలను ఆవిష్కరించినందుకు గాను వారిని ఈ పురస్కారం వరించినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రకటించింది. ప్రకృతిలో అనేక అణువులు, ముఖ్యంగా మన శరీరంలోని అమైనో ఆమ్లాల వంటివి రెండు ప్రతిబింబ రూపాల్లో ఉంటాయి. అయితే, జీవరాశులు కేవలం ఒకే రూపాన్ని వినియోగించుకుంటాయి. ఈ రసాయన అసమానత లేదా 'హోమోకిరాలిటీ' ఎలా సాధ్యమవుతుందనేది శాస్త్రవేత్తలకు శతాబ్దాలుగా ఓ పెద్ద మిస్టరీ. ఈ రహస్యాన్ని ఛేదించడంలో కగన్, సోయ్ చేసిన పరిశోధనలు కీలకపాత్ర పోషించాయి. ఒక రసాయన చర్యలో ఊహించిన దానికంటే ఎక్కువ స్థాయిలో ఒకే ప్రతిబింబ రూపాన్ని ఉత్పత్తి చేయవచ్చని హెన్రీ కగన్ తన పరిశోధనల ద్వారా నిరూపించారు. మరోవైపు కెన్సో సోయ్ స్వీయ ఉత్ప్రేరణ ప్రక్రియను అభివృద్ధి చేసి ఈ రంగంలో మరో ముందడుగు వేశారు. ఈ ప్రక్రియలో ఒక చర్య ద్వారా ఏర్పడిన ఉత్పత్తి, తనంతట తానే ఉత్ప్రేరకంగా పనిచేస్తూ అదే రకమైన అణువుల ఉత్పత్తిని వేగవంతం చేస్తుంది. దీనివల్ల అతి స్వల్ప అసమతుల్యతతో ప్రారంభమైనా, చివరికి దాదాపుగా ఒకే రూపానికి చెందిన అణువులు మాత్రమే ఏర్పడతాయి. ఈ ఆవిష్కరణలు అద్భుతమైనవని, శతాబ్దానికి పైగా ఉన్న రసాయన రహస్యాన్ని ఇది ఛేదించిందని నోబెల్ కమిటీ ఛైర్మన్ హైనర్ లింకే కొనియాడారు. కగన్, సోయ్‌ల పరిశోధనలు సైద్ధాంతికంగానే కాకుండా ఆచరణలో కూడా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఔషధాల తయారీ, సువాసనలు, పరిమళాలు, ఇతర రసాయన పదార్థాల ఉత్పత్తిలో అవసరమైన చర్యలను రూపొందించడానికి వీరి ఆవిష్కరణలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ పురస్కారం కింద ఇద్దరు శాస్త్రవేత్తలు 12 మిలియన్ల స్వీడిష్ క్రోనార్ల ప్రైజ్ మనీని పంచుకుంటారు. డిసెంబర్ 10న స్టాక్‌హోమ్‌లో జరిగే కార్యక్రమంలో వీరికి పతకాలను ప్రదానం చేస్తారు.

## ఎస్సీ రోస్టర్‌లో మార్పులు చేస్తే ఉద్యమిస్తాం..

ఎస్సీ రోస్టర్ పాయింట్లలో మార్పులు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణలో జనాభా ప్రాతిపదికన మాదిగలకు తగిన వాటా దక్కలేదని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట మంగళవారం రాత్రి జరిగిన ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల సదస్సులో ఆయన మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్లను పెంచి, వర్గీకరణకు అనుగుణంగా మాదిగలకు 14 శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు.

**సీఎం హామీ అమలు చేయాలి**

జనాభా లెక్కలు పూర్తయిన తర్వాత ఎస్సీ రిజర్వేషన్లను పెంచుతామని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని మంద కృష్ణ కోరారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత రోస్టర్ సవరణ పేరుతో మరో వివాదానికి తెరతీయడం సరికాదన్నారు.

**ఐక్యంగా ఉద్యమిద్దాం**

కుల వివక్ష నిర్మూలన, సామాజిక న్యాయం కోసం మాలలు సహా అన్ని సామాజిక వర్గాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయించాలని కోరారు. సంక్షేమ హాస్టళ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై వచ్చే మార్చిలో 'ఛలో హైదరాబాద్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

## సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో మంటలు..



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సమీపంలో బుధవారం ఉదయం సిర్పూర్-కాగజ్‌నగర్ వెళుతున్న రైలులో స్వల్ప అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనతో ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే, రైల్వే సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే, రైలు బీబీనగర్ స్టేషన్ సమీపానికి చేరుకుంటున్న క్రమంలో, ఒక బోగీ చక్రానికి బ్రేక్ లైనర్‌లు పట్టేయడంతో ఏర్పడిన రాపిడి వల్ల పొగలు, మంటలు చెలరేగాయి. దీనిని వెంటనే గమనించిన కో-పైలట్, లోకో పైలట్‌ను అప్రమత్తం చేయడంతో రైలును బీబీనగర్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది, అగ్నిమాపక దళం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులెవరికీ ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. అనంతరం సాంకేతిక సిబ్బంది అవసరమైన మరమ్మతులు పూర్తి చేయడంతో రైలు తిరిగి సిర్పూర్-కాగజ్‌నగర్‌కు బయలుదేరింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# సంపాదకీయం

## పటిష్ఠ ప్రజాస్వామ్యానికి విశిష్ట మార్గం 'సర్'



దేశంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను వెంటనే నిలిపివేయాలని, తొలగించిన 13.30 కోట్ల పేర్లను ఓటర్ల జాబితాలో పునరుద్ధరించాలని, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ పదవి నుంచి తప్పుకోవాలనే డిమాండ్లపై కాంగ్రెస్‌తో సహా ఇండీ కూటమి పక్షాలు ఆందోళనలకు దిగుతున్నాయి. క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, పునఃపరిశీలన, నిరంతర నవీకరణ ద్వారా అర్హులైనవారు తిరిగి నమోదు చేసుకునే అవకాశం ఉన్నా, ఇండీ కూటమి పక్షాలు ఎన్నికల సంఘంపై దాడికి దిగడం ద్వారా దేశ ఎన్నికల వ్యవస్థ పునాదుల్ని బలహీనపరుస్తున్నాయని బీజేపీతో సహా ఎన్డీయే పక్షాలు ఎదురుదాడి చేస్తున్నాయి.మృతిచెందిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం, అక్రమంగా దేశంలో నివసిస్తున్న వారి పేర్లను తొలగించడం 'సర్' అసలు ఉద్దేశమని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన జరిగితే... తప్పుడు మార్గాల్లో ఎన్నికల్లో గెలిచే అవకాశం పోతుందని విపక్షాలు ఆందోళన చెందుతున్నాయని, ఎవరెంత వ్యతిరేకించినా చొరబాటుదారులను గుర్తించడం, వారి ఓట్లను తొలగించడం, వారిని బయటకు పంపించడం తథ్యమని... ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో జరిగిన చర్చలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా తేల్చిచెప్పడం అందరికీ తెలిసిందే. ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం ఎన్నిసార్లు సర్ ప్రక్రియ గురించి అపోహలు వద్దని చెప్పినా, వివరణ ఇచ్చినా కాంగ్రెస్, ఇతర పక్షాలు మాత్రం దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందంటూ విమర్శలు చేస్తూనే ఉన్నాయి. నిజానికి దశాబ్దాలుగా ఓటర్ల లిస్టులు తప్పులతడకలుగానే ఉన్నాయి. జాబితాల్లోంచి అర్హుల పేర్లు అదృశ్యమై, బోగస్ ఓట్లు వచ్చి చేరుతూనే ఉన్నాయి. మరణించిన వారి ఓట్లను ఎప్పటికప్పుడు తీసేయలేకపోవడం ఒక సమస్య అయితే... ఊరూపేరూ లేని వారు ఓట్లు కలిగి ఉండడం... ప్రజాస్వామ్యాన్ని పరిహసించే ఒక వ్యవస్థాగత లోపం. ప్రస్తుతం ఈ లోపాలను సరిచేసే ప్రయత్నం ఎన్నికల సంఘం చేస్తోంది. తమిళనాడు, కేరళంలలో తమకు అనుకూలంగా ఓటు వస్తే సర్ ప్రక్రియ మంచిదని, బిహార్, బెంగాల్‌లలో ఫలితాలు తమకు వ్యతిరేకంగా వస్తే అక్కడ సర్ ప్రక్రియ సరైనది కాదని కాంగ్రెస్, వామపక్షాలు ఆరోపించడం ఎంతవరకు సబబు?ఒక నివేదిక ప్రకారం 1.8 కోట్ల నుంచి 2.2 కోట్ల మంది వరకు బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులు అస్సాం, బెంగాల్, ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళం వరకు విస్తరించి ఉన్నారని తెలుస్తోంది. మయన్మార్ నుంచి అక్రమంగా వలస వచ్చిన రోహింగ్యాలు దాదాపు 70 వేల మందికి పైగా ఉంటారని అంచనా. వీరు జమ్మూ, ఢిల్లీ, హైదరాబాద్‌లో ఎక్కువగా ఉన్నారని అధికారులే చెపుతున్నారు. వీరంతా దేశంలో చొరబడి, మన వ్యవస్థలోని లోపాలను ఆసరాగా తీసుకుని అక్రమంగా అన్ని ప్రభుత్వ సదుపాయాలూ పొందుతుంటే... కేంద్ర ప్రభుత్వం చూస్తూ ఉండిపోవాలా? వారిని దేశం నుంచి బయటకు పంపించే ప్రక్రియ చేపట్టడం నేరమా? సర్ ప్రక్రియ కొత్తగా చేపట్టింది కాదు. దేశంలో మొట్టమొదటి ఎస్ఐఆర్‌ను నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు 1952లో నిర్వహించారు. అలాగే 1957లో, 1961లో నెహ్రూ హయాంలోనే ఎస్ఐఆర్ నిర్వహించారు. ఆ తర్వాత లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, వాజ్‌పేయి, మన్మోహన్‌సింగ్ హయాంలో కూడా నిర్వహించారు. అప్పట్లో దీనిని ఏ పార్టీ వ్యతిరేకించలేదు. మరి ఇప్పుడు కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు, వామపక్షాలు ఎందుకు గొంతు చించుకుంటున్నాయి?ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడంలో భారత ఎన్నికల సంఘం పాత్ర అనిర్వచనీయం. మారుతున్న కాలానికి అనుగుణంగా ఓటింగ్ విధానంలో సాంకేతిక మార్పులు తీసుకురావడం, నకిలీ ఓట్లను తొలగించడం లాంటి అనేక వినూత్న సంస్కరణలను అమలు చేస్తోంది. దీనిలో భాగంగానే 'సర్'ను కూడా చేపట్టింది. అయినా కూడా ఎన్నికల వ్యవస్థలో ఇంకా లోపాలు లేకపోలేదు. ఆ లోపాలను సరిచేసుకుంటూ ముందుకు సాగాలి తప్ప, మొత్తం ఎన్నికల వ్యవస్థను నిర్వీర్యం చేయాలని ప్రయత్నించడం సరికాదు. బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలుగా చేసే కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థలపై విశ్వాసాన్ని పెంచేలా ఉండాలి.ఎన్నికల సంఘం కూడా ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలి. ఇప్పుడు చేపట్టిన కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే, కొన్ని ప్రత్యేక చర్యలు కూడా తీసుకోవాలి. ఆధార్‌తో ఓటరు కార్డును అనుసంధానం చేయాలి. వలస కార్మికులు, పట్టణాల్లో పనిచేసే ఉద్యోగులు తమ నియోజకవర్గాల్లో భౌతికంగా హాజరై ఓటు వేయాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక కేంద్రాల్లో లేదా డిజిటల్‌గా ఓటు హక్కు వినియోగించుకునే విధానం అమల్లోకి తేవాలి. వలస కార్మికులను ఓటర్ల జాబితాలో చేర్చేందుకు ఐటీ, ఇండస్ట్రియల్ హబ్స్‌లో మొబైల్ ఎన్‌రోల్‌మెంట్ యూనిట్లు ఏర్పాటు చేయాలి. ఓటర్ల జాబితాలో చేరికలు, తీసివేతలను ఎప్పటికప్పుడు బహిర్గతం చేస్తూ రియల్ టైం డ్యాష్ బోర్డును తీసుకురావాలి. ఓటర్ రిజిస్ట్రేషన్, తప్పులు సరిదిద్దుకునే ప్రక్రియపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. జాబితాలను ఏటా థర్డ్ పార్టీ ద్వారా ఆడిటింగ్ చేయించాలి. ఉద్దేశపూర్వకంగా తప్పులు చేసిన ఉద్యోగులను గుర్తించి, చర్యలు తీసుకోవాలి.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

**-దసరా ( విజయదశమి) కి టీజీఎస్ఆర్టీసీ సన్నద్ధం**

**(హైదరాబాద్ అక్టోబర్ 7తెహెల్కా న్యూస్‌ప్రతినిధి సాగర్ )**

హైదరాబాద్ దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 7వేల ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో భాగంగా కరీంనగర్ జోన్ నుంచి మొత్తం 3533 బస్సులు నడుపుతోంది... రీజియన్ల వారిగా ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1175, వరంగల్ 530, ఖమ్మం 678, హైదరాబాద్ జోన్ నుంచి 2155 బస్సులు నడుపుతుండగా రీజియన్ల వారిగా మహబూబ్ నగర్ 645, మెదక్ 255 , నల్గొండ 815, రంగారెడ్డి 440.అలాగే గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1312 దసరా పండగ కు ప్రత్యేక సర్వీసు లను నడపాలని టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది.ప్రధానంగా ఈ నెల 9,10,16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేసింది. అలాగే, ఈ నెల 25, 26 తేదీల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ (నల్ల చెరువు) , ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది.ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పండల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుంది. ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరితగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.5 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి ప్రధాన పండుగకు 1.5 వరకు టికెట్ ధరలను ఉమ్మడి కార్పొరేషన్గా ఉన్నప్పటి నుండి అమలు చేస్తుంది. టీజీఎస్ఆర్టీసీ ఏర్పడిన నాటి నుండి ప్రతి ప్రధాన పండుగకు దీన్ని అమలు చేస్తుంది. ఈ దసరా పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.5 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 9, 10,16,17 తేదీలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 25,26 తేదీల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యులర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా దసరా కు నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ రెగ్యులర్ , స్పెషల్ బస్సుల్లో మహిళలకు




ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుందని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి స్పష్టం చేశారు. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను www.tgsrtcbus.in వెబ్ సైట్ లో బుక్ చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. దసరా కు స్వంత ఊర్లకు వెళ్లే ప్రయాణీకులు ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో సంప్రదించాలని యాజమాన్యం సూచించింది.

# ఓబీసీ కాలమ్ చేర్చే వరకు కేంద్రంపై పోరాటం కొనసాగిస్తాం

**-ఓబీసీ కాలమ్ పై మాట్లాడని రాజకీయ పార్టీ నేతలు బీసి ద్రోహులు**

**-నీల నాగరాజు బిసి సంఘం జిల్లా అధ్యక్షులు.**

**తెహెల్కా న్యూస్ కామారెడ్డి 07-10-2026**



జిల్లా కేంద్రం లో జరిగిన సమావేశంలో నీల నాగరాజు మాట్లాడుతూ జాతి జన గణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలని ప్రధాన డిమాండ్ తో గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా బీసీలు రోడ్లెక్కి ఉద్యమిస్తుంటే కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం సిగ్గు చేటని అన్నారు.ఓబిసి కులాల లెక్కలు తీయాలంటే కేంద్ర ప్రభుత్వం గడగడ వనికి పోతుందని బీసీల లెక్కలు తేలితే తమకు భవిష్యత్తులో రాజకీయంగా నష్టం జరుగుతుందనే కుట్రతోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రస్తుతం జరిగే జనగణనలో ఓబీసీ కాలం చేర్చడం లేదని ఆయన ఆరోపించారు.ఓబీసీ కాలం చేర్చాలని ప్రధాన డిమాండ్ తో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టామని అందులో భాగంగానే జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు, గెజిట్ నోటిఫికేషన్లు చించివేత,రౌండ్ టేబుల్ సమావేశాలు,ధర్మ పోరాట దీక్షలు చేపట్టడం జరిగిందని అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోడీ కనీసం స్పందించకపోవడం చూస్తే బీసీలు అంటే నరేంద్ర మోడీకి గిట్టదని తేలిపోయిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ఉద్యమం జరుగుతుంటే దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు వాటికి నేతృత్వం వహించే అధ్యక్షులు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి డిమాండ్ చేయాల్సిన వారు కనీసం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కానీ,లేదా ఉద్యమ కార్యాచరణ గాని చేపట్టడం లేదన్నారు,బీసీ కులగనన చేయకుండా బిజెపి బీసీ వ్యతిరేక పార్టీగా మిగిలిపోతే, బీసీ కులగన చేయాలని డిమాండ్ చేయని పార్టీలు కూడా బీసీ ద్రోహుల పార్టీలుగా చరిత్రలో మిగిలిపోతాయని ఆయన హెచ్చరించారు. దేశంలోని 60 శాతం ఉన్న ఓబీసీలను జెండాలు మోపించుకుంటూ జిందాబాద్ లు కొట్టించుకొని ఓట్లు వేయించుకుంటున్న రాజకీయ పార్టీలు తమ విధానపరమైన వైఖరిని ఈనెల 8లోగా స్పష్టంగా వెల్లడించాలని లేని పక్షంలో 8వ తేదీన ఢిల్లీలో జరిగే సమావేశంలో ఓబీసీల కాలం ఉద్యమానికి మద్దతు తెలపని రాజకీయ పార్టీలను బహిరంగంగా ప్రకటించి వాటిని రాజకీయంగా భూస్థాపితం చేయడానికి తమ ఉద్యమ కార్యచరణ ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రాజేందర్, సంతోష్, ప్రవీణ్,నర్సింలు, ప్రశాంత్, వినీత్, నితిన్, శ్రీకాంత్, మహేందర్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# బీబీపేట్ PACS నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**తెహెల్కా న్యూస్ కామారెడ్డి జిల్లా 07-10-2026**

**రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీం**

కామారెడ్డి నియోజకవర్గంలోని బీబీపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన PACS చైర్మన్‌గా సుతారి రమేష్ ప్రమాణ స్వీకారం చేయగా, పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్‌తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను షబ్బీర్ అలీ అభినందించారు.

**-రైతులకు అండగా PACSలు పనిచేయాలి**

ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాటా డుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడితేనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా PACSలు సమర్థవంతంగా పనిచేయాలని సూచిం చారు. సహకార సంఘాలు కేవలం రుణాల పంపిణీకి మాత్రమే పరిమితం కాకుండా రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలను అందించే కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షే మం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ గారు తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీబీపేట్ PACS నూతన చైర్మన్ సుతారి రమేష్ ని అభినందించిన ఆయన.. రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని




సూచించారు. ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ PACS ను మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఇల్యాస్ , జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బీబీపేట్ సర్పంచ్ సాత్విక సాయి, బీబీపేట్ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మాజీ ఎంపీపీ చైర్మన్ ఇంద్రసేన రెడ్డి, సొసైటీ చైర్మన్లు ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్, భీంరెడ్డి, సుధాకర్, అనంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, SC సెల్ అధ్యక్షులు బాలరాజు, మాజీ జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, నరేందర్ రెడ్డి, ఆశబోయిన శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, NSUI నాయకులు భారత్, టీంకు, డేవిడ్, అనిరుద్, భూమాగౌడ్, మధు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్, ప్రదీప్ మహిళలు, గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు

# సైబర్ జాగృతి దివస్ సందర్భంగా అవగాహన పోస్టర్ల ఆవిష్కరణ

( జనగామ అక్టోబర్ 7తెహెల్కా న్యూస్ప్రతినిధి సాగర్)




జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక డీసీపీ కార్యాల యంలో సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న సైబర్ జాగృతి దివస్ కార్యక్ర మంలో భాగంగా, డీసీపీ రాజా మహేంద్ర నాయక్, ఐపీస్ తెలుగు మరియు ఇంగ్లీష్ భాషల్లో రూపొందించిన సైబర్ అవేర్‌నెస్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిసిపి రాజమ హేంద్ర నాయక్ ఐపీఎస్ మాట్లాడుతూ. ప్రస్తుతం రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ లింకులు, అనుమానాస్పద ఫోన్ కాల్స్ మరియు సందేశాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ పోస్టర్ల ద్వారా తెలియ జేస్తున్నారు.

**-ఈ నెల సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం యొక్క ప్రధాన సందేశం:**

"ఆగండి. ఆలోచించండి. అడుగు వేయండి."
"పాస్ . థింక్ . వెరిఫై ."
తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసే జ్‌లు, లింకులు లేదా అనుమానాస్పద ఆఫర్లను వెంట నే నమ్మకుండా, ముందుగా ఆగి ఆలోచించి, సంబం ధిత సమాచారాన్ని ధృవీకరించిన తరువాత మాత్రమే తదుపరి చర్య తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమ త్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి తమ కుటుంబ సభ్యులు మరియు స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని డీసీపీ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఏసిపి జనగామ సిఐ సత్యనారాయణ రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# మోడల్ మార్కెట్‌కు వీధి వ్యాపారుల నుంచి విశేష స్పందన

**-జనగామ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజశేఖర్ రెడ్డి**

**-తొలి రోజే 35 దరఖాస్తులు -- 165 మంది వీధి వ్యాపారుల గుర్తింపు**

(జనగామ అక్టోబర్ 7 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)

జనగామ పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా, ట్రాఫిక్ ఇబ్బందులు లేని పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యం తో జనగామ మున్సిపాలిటీ చేపట్టిన సంజయ్‌నగర్ మోడల్ మార్కెట్‌కు వీధి వ్యాపారుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది.సంజయ్‌నగర్‌లో సుమారు 7 కోట్ల వ్యయంతో నిర్మించిన మోడల్ మార్కెట్‌లో వీధి వ్యాపారులకు క్రమబద్ధమైన వ్యాపార స్థలాలను అందుబాటులోకి తీసుకురావడానికి మున్సిపాలిటీ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో దరఖాస్తుల స్వీక రణ ప్రారంభించగా, తొలి రోజే 35 మంది వీధి వ్యాపారులు దరఖాస్తులు సమర్పించడం విశేషం. ఇది మున్సిపాలిటీ చేపట్టిన మార్కెట్ తరలింపు కార్య క్రమానికి వ్యాపారుల నుంచి లభిస్తున్న సానుకూల స్పందనకు నిదర్శనంగా అధికారులు పేర్కొన్నారు. ఇప్పటివరకు జనగామ పట్టణంలో 165 మంది వీధి వ్యాపారులను మున్సిపాలిటీ గుర్తించింది. వీరందరికీ ప్రత్యామ్నాయంగా సంజయ్‌నగర్ మోడల్ మార్కెట్‌లో క్రమబద్ధమైన వ్యాపార వసతులు కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. వ్యాపారులకు అన్ని మౌలిక వసతులు సంజయ్‌నగర్ మోడల్ మార్కెట్‌లో కూరగాయల వ్యాపారులకు 50 షాపులు నాన్-వెజ్ వ్యాపారులకు 65 షాపులు విద్యుత్ సదుపాయం నీటి సదుపాయం పారిశుధ్య సదుపాయాలు క్రమబద్ధమైన వ్యాపార వాతావరణం వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. రోడ్లు, ఫుట్‌పాత్‌లపై వ్యా పారాలు నిర్వహించడం వల్ల ప్రజలకు, వాహన దారులకు కలుగుతున్న ఇబ్బందులను తొలగిం చడంతో పాటు, వీధి వ్యాపారుల జీవనోపాధికి ఎలాం టి ఇబ్బంది కలగకుండా వారికి మెరుగైన ప్రత్యా మ్నాయ వ్యాపార స్థలాన్ని కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన ఉద్దేశం అని మున్సిపల్ అధికారులు తెలిపారు. వ్యాపారుల సహకారంతో జనగామకు కొత్త రూపం వీధి వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దరఖాస్తులు చేసుకోవడం పట్ల మున్సిపల్ అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మరింత మంది వీధి వ్యాపారులు దరఖాస్తు



చేసుకుని సంజయ్‌నగర్ మోడల్ మార్కెట్‌కు మారా లని అధికారులు కోరారు. "వ్యాపారులకు సౌకర్య వంతమైన స్థలం ప్రజలకు ఇబ్బందులు లేని రహదారులు పరిశుభ్రమైన జనగామ" అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు మున్సి పల్ కమిషనర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గుర్తింపు సంఘం ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించిన - అధ్యక్షులు ప్రవీణ్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి

తెహెల్కా న్యూస్ భువనగిరి07-10-2026.

టి జి ఎస్ ఆర్ టి సి లో జరుగు తున్న గుర్తింపు సంఘంఎన్నికలో యాదగిరిగుట్ట డిపోలో డ్రైవర్స్ కండక్టర్లకు టిడబ్ల్యూ యు యూ నియన్‌అధ్యక్షులు అన్నం ప్రవీణ్ కుమార్ కోశాధికారి ప్రభాకర్ రెడ్డి లు మాట్లాడుతూ.. 2016లో జరిగినఎన్నికలుతర్వాత తిరిగి 2026లో అక్టోబర్ 9న ఎన్నికలు జరుగు తున్నాయి. ఈ చారిత్రాత్మకమైన 2019 సమ్మె తర్వా త ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మిక సంఘాల కార్యక్ర మాలపై అప్రకటిత నిషేధం విధిం చారు. అప్పటి మాజీ ముఖ్యమం త్రి కేసీఆర్ పది సంవ త్సరాలు కార్మికులను ఎంతో ఇబ్బంది పెట్టి తీవ్ర నష్టానికి గురి చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభు త్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్ని యూ నియ న్లతో 11% వేతన సవరణ ను అమలు చేశారు. అలాగే ప్రభు త్వంలో విలీనం కూడా చేస్తారని కూడా హామీ ఇచ్చారు. మాకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉన్నది.అందువల్ల ఆర్టీ సీ కార్మికుల సమస్యల పైన సంస్థ పరిరక్షణ పైనసంపూర్ణ అవగా హన కలిగి పరిష్కారాలు చూపగలి గిన రాజీలేని పోరాటాలుచేయ గలిగే టిడబ్ల్యూ యు టీఎంయూ ఏ ఎన్ డబ్ల్యూ ఎఫ్ కూటమనని జరగబోయే ఎన్నికల్లో గుర్తింపు సంఘం గా ఎన్నుకోవాలని కోరు తున్నాము. మాకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తి నమ్మకం ఉన్నందున ఈ కూటమిని అత్య ధిక భారీమెజార్టీ తో గెలిపించాల ని డ్రైవర్ కండక్టర్స్ మెకానిక్




సోదరులనుఅభ్యర్థి స్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు,డ్రైవర్లు, కండ క్టర్లు మెకానికులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ సంస్కృతిని కాపాడు కోవాలి

**-అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు-బతుకమ్మలతో మహిళల ర్యాలీ**

తెహెల్కా న్యూస్ భువనగిరి07-10-2026.




తెలంగాణ సంస్కృతి,సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే బతు కమ్మ పండుగను పురస్కరించు కొని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరిలో మహిళా సమాఖ్య,ప్రజా నాట్యమండలి కళాకారుల సంయుక్త ఆధ్వర్యం లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ సంప్రదాయబద్ధం గా బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు నిర్వ హించారు. ముందుగా సిపిఐ జిల్లా కార్యాలయం నుండి అంబే ద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొన సాగింది.అనంతరం నిర్వహించి న సభకు తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. తరతరాలుగా వస్తున్న బతు కమ్మ సంప్రదాయాన్ని భావితరా లకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళలు సాంప్రదాయ దుస్తు ల్లో పాల్గొని బతుకమ్మ చుట్టూ ఆడిపాడడంతో కార్యక్ర మం పండుగ వాతావరణాన్ని సంతరిం చుకుం దన్నారు. ప్రభుత్వాలు బతుకమ్మ ఆటపాటలు,కప్ప కా ముడు,సంస్కృతి కళారూపాలు అంతరిం చిపోకుండా కావాల్సిన నిధులు కేటాయించి ప్రోత్సహిం చి సాంస్కృతిక కళలనుకాపాడు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురి మిద్ద శ్రీనివాస్,మహిళాసమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బోలగాని సత్య నారాయణ,జిల్లా ప్రధాన కార్యద ర్శి ఎండీ ఇమ్రాన్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కల్లెం కృష్ణ, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు బుషపాక నర సింహ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షు లు ఎండి నయీమ్ నాయ కులు ఇంజా హేమలత,సామల శోభన్ బాబు,పుట్ట రమేష్,మాటూరి జానమ్మ,యానాల సంధ్య,మం చాల రాధమ్మ, సుగుణ,కట్ల యా దగిరి, మొగుళ్ళ శేఖర్ రెడ్డి,బోడ సోమనర్సయ్య,జాను, అండాలు సరిత, పుష్ప, విజయ, సంధ్య, మల్లమ్మ శ్రీదేవి, కవిత, వాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ ఆఫీస్ లో గ్రీవెన్స్ డే సందర్భంగా 8వ వార్డు కరెంటు స్థంబాలు ఏర్పాటు చెయ్యాలి. కౌన్సిలర్ తహెరా బబ్లు



తెహెల్కా న్యూస్ భువనగిరి07-10-2026.

పట్టణంలోని స్థానిక కరెంట్ ఆఫీ స్ లో గ్రీవెన్స్ డే సందర్భంగా భువనగిరి 8వ వార్డు,సీతానగర్ ఎల్.టి లైన్ బదిలీ చేసి,ఇక్కడ ఉన్న సమస్యలను పరిష్కారాని కి ఈ క్రింద తెలిపిన మెటీరియల్ కావల్సి యున్నది.సీతానగర్లో ఎలక్ట్రికల్ కండక్టర్ విత్ వైర్ (40 పోల్స్) కావల్సి యున్నది. అదేవిధంగా నీలగిరి టాకీస్ వద్ద లోవోల్టేజి సమస్య నిరవా రణకు అదనంగా ఒక ట్రాన్స్ఫార్మర్ అవసరం ఉన్నది.కావున తమరు వార్డు ప్రజల యందు దయవుంచి,8వ వార్డు పెద్ద వార్డు కనుక ఇట్టి వార్డుకు సంబంధించిన విద్యుత్తు సమ స్యల పరిష్కారానికి తగు చర్య లు తీసుకవాలి అని వార్డ్ కౌన్సి లర్ కోరారు. ఈ కార్యక్రమం కో ఆప్షన్ మెంబె ర్ సుజాయత్ అలీ కౌసర్,వస్తు పుల సాయి కిరణ్ తదితరులు పాల్గున్నారు.

## పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్




తెహెల్కా న్యూస్ భువనగిరి 07-10-2026.

భువనగిరి పట్టణ పోలీస్ వారు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లో భాగంగా పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు జూలూరు రాహుల్ S/o సత్యనారాయణ, వయసు 25 సంవత్సరాలు, నివాసం భువనగిరి. బీరకాయల అజయ్ S/o రామ నరసయ్య, వయసు24 సంవత్సరాలు, నివాసం భువనగిరి స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రూపాయలు 15,000 జరిమానా,సత్ప్రవర్తన కిందవారంరోజులుపాటుకమ్యూ నిటీ సర్వీస్ చేయవలసిందిగా తీర్పునివ్వడం జరిగింది. కావున భువనగిరి పట్టణ ప్రజలు తెలి యజేయునది ఏమనగా వాహన దారులు మద్యం సేవించి వాహ నాలను నడపవద్దని పోలీస్ వారి విజ్ఞప్తి.

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

**-రెండు డీఏలు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం**

(హైదరాబాద్ అక్టోబర్ 7 తెహెల్కా న్యూస్ప్రతినిధి సాగర్ )

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం అదిరిపోయే వార్త అందిం చింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలను మంజూరు చేస్తూ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వం 2024 జనవరి మరియు 2024 జులై నెలలకు సంబంధించిన రెండు డీఏలను తాజాగా విడుదల చేసింది. ఈ రెండు డీఏలు కలిపి ఉద్యోగుల వేతనంలో 6.27 శాతం పెరుగుదల ఉండనున్నట్లు ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. రాబోయే అక్టోబర్ నెల వేతనంతో కలిపి ఈ పెరిగిన డీఏలను ఉద్యోగులకు చెల్లించనున్నారు. డీఏ బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ (గ్పఫ్ ) ఖాతాలో జమ చేయనున్నారు. ఇక సీపీఎస్ (సీప్స్ ) ఉద్యోగులకు సంబంధించి మొదటి డీఏను 33 వాయిదాలలో, రెండో డీఏను 27 వాయిదాలలో చెల్లించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## సీజెపి ధర్నాకు ఢిల్లీ పోలీసుల అనుమతి నిరాకరణ




(ఢిల్లీ అక్టోబర్ 7తెహెల్కా న్యూస్)

సీజెపి ధర్నాకు ఢిల్లీ పోలీసుల అనుమతి నిరాకరణ ఈ నెల 10న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టేందుకు సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్ (సీజెపి ) పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమానికి ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. శాంతిభద్రతల పరిరక్షణ, రద్దీ నియంత్రణ కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పోలీసుల నిర్ణయంపై ఆందోళనకారులు అసంతృప్తి వ్యక్తం చేస్తుండగా, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతను పటిష్టం చేస్తున్నారు.

# ప్రధానోపాధ్యాయులు పాఠశాల లకు నాయకత్వం వహించాలి

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.**

**తెహెల్కా న్యూస్ భువనగిరి07-10-2026.**



జిల్లాలోని విద్యార్థుల సమగ్ర అ భివృద్ధి కోసం అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధి కారులు ప్రధాన పాత్ర పోషించాలని యాదాద్రి భువనగి రిజిల్లా కలెక్టర్ అనురాగ్ జయం తి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయుల ఒక రోజు సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఎఫ్.ఎల్.ఎన్.లో ప్రగతి సాధించడానికి ప్రతి పాఠశాలలో వారానికి ఒక గంట సేపు రీడింగ్ అవర్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని జిల్లా విద్యాశా ఖాధికారిని ఆదేశించారు. మండలాలు మరియు కాంప్లెక్స్ ల వారీగా సమీక్ష చేసి,వివిధ విషయాలలో వెనుకబడి ఉన్న ప్రధానోపాధ్యాయులను కారణా లు అడిగి తెలుసుకుని, తిరిగి జరిపే సమీక్షా సమావేశంలో ప్రగతి మెరుగు చూపించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఉపాధ్యాయు లు,విద్యార్థుల హాజరులో,ఇతర విద్యా విషయాల్లో జిల్లాను ఉన్న త స్థానంలోఉండేలా కృషి చేయా లని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి మాట్లాడుతూ ఎఫ్.ఎల్. ఎన్,ఎఎక్స్. ఎల్,మధ్యాహ్న భోజనం, నోటు పుస్త కాలు, పాఠ్య పుస్తకా లు,వర్క్ పుస్తకాలు,ప్రతిభా గ్రేడ్ ఇండెక్స్, అకాడమిక్ ప్యానెల్ ఇన్స్పెక్షన్,పూర్వ ప్రాథ మిక విద్య,ఎఫ్.ఆర్.ఎస్,ఖాన్ అకాడ మీ,ఫిజిక్స్ వాలా,యు.డైస్ డ్రాప్ బాక్స్, ఆధార్, అపార్,టాయిలె ట్స్,విద్యుత్తు,త్రాగు నీరు, సమగ్ర శిక్ష,పి.ఎం.శ్రీ సివిల్ పనులు మరి యు నిధుల ఖర్చు,ఏకరూప దు స్తులు, బూట్లు, బెల్టులు, ఎస్.హెచ్ వి.ఆర్,ప్రశస్త్ మరియు ఓపెన్ స్కూల్ లో ప్రవేశాలు,పదవ తర గతి పరీక్షల ప్రణాళిక మొదలైన అంశాల మీద సమగ్ర సమీక్ష జరి పారు. ఈ సమా వేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సీ.హెచ్. శ్రీనివా స్,జిల్లా కామన్ పరీక్షల బోర్డు అధికారి పాండు,ప్రభుత్వ పరీక్ష ల విభాగం అదనపు కార్యదర్శి శ్రీనివాస్,సెక్టోరియల్ అధికారు లు అండాలు,శ్రీహరి అయ్యంగా ర్,పెసరు లింగారెడ్డి,జానీ ఆష్టన్, ఎం. నరహరి,జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్,స్కాట్స్ అధికారి కే.కే. శ్రీధర్, పాఠ్య పుస్తకాల సహశాఖా ధికారి బి.రమేష్,ఎఫ్.ఎల్. ఎన్. రాష్ట్ర బాధ్యులు కావ్య, చందన, మండల విద్యాధికారులు, ప్రధా నోపాధ్యాయులు,మోడల్ స్కూ ళ్ల ప్రిన్సిపాళ్ళు,కేజీబీవీ ఎస్. ఓ.లు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పసభ,సేవా జ్యోతి యాత్ర

**తెహెల్కా న్యూస్ భువనగిరి07-10-2026.**



జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ అధ్యక్షతన పట్టణం నందు స్థానిక జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద సేవా సంకల్ప అభి యాన్ కార్యక్రమంలో భాగంగా వికసిత్ భారత్ సంకల్ప సభ,సేవా జ్యోతి యాత్ర తెలంగాణ రాష్ట్ర భారతీ య జనతా పార్టీ ఉపాధ్యక్షులు కాసం వెంకటే శ్వర్లు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ జ్యోతి ని వెలిగించి తదనంతరం ప్రత్యక్ష ప్రసారం ద్వారా మన ప్రియతమ నేత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రసం గాన్ని పార్టీ కార్యకర్తల తో కలిసి వీక్షించారు తదనం తరం సేవా జ్యోతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథి కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి, ఈ రోజు వరకు ఆయన రాజకీయ ప్రస్థానం దాదాపు 25 సంవత్సరాల చరిత్ర.ఈ 25సంవ త్సరాల్లో ఆయ న కేవలం పదవులను అనుభవించలేదు. బాధ్యతలను స్వీకరించి సవాళ్లను ఎదుర్కొన్నారు. విమర్శలను భరించారు.దేశం కోసం నిర్ణయాలు తీసు కున్నారు. గుజరాత్ ముఖ్యమం త్రిగా ప్రారంభమైన ప్రయాణం 2014లో భారత ప్రధానమంత్రి స్థాయికి చేరింది 2019లోప్రజలు మరోసారి ఆయనకు బలమైన మద్దతుఇచ్చారు. 2024లోకూడా దేశ ప్రజలు NDAకి మద్దతుఇచ్చి మూడోసారి నరేంద్ర మోదీని ప్రధాన మంత్రిగా చూడాలని నిర్ణయించారు. ఇది కేవలం ఒక నాయకుడి విజయం కాదు.ఇది ప్రజలవిశ్వాసాని కి ప్రతీక అని అన్నారు. మోదీ రాజకీయ ప్రస్థానాన్ని అర్థం చేసు కోవాలంటే ఆయన ప్రభుత్వం తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాల ను గుర్తు చేసుకోవాలి. జన్ ధన్ యోజనద్వారా కోట్లాది మంది పేదలను బ్యాంకింగ్ వ్యవ స్థలోకి తీసుకురావడానికి ప్రయ త్నించారు.స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా పరిశుభ్రతను ప్రజా ఉద్య మంగామార్చే ప్రయత్నం చేశారు. ఉజ్వల యోజన ద్వారా పేద కు టుంబాల మహిళలకు LPG కనె క్షన్లు అందించారు.డిజిటల్ ఇండి యా ద్వారా సాంకే తికతను సా మాన్యుడి జీవితానికి దగ్గర చేశారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా భార తదేశాన్ని తయారీ రంగంలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యాన్ని ముందుకుతీసుకెళ్లారు.

**-ఇవి కేవలం పథకాల పేర్లు కాదు.**

దేశంలోని సామాన్యుడి జీవితా న్ని మార్చాలనే ఒక ఆలోచనా విధానం అని అన్నారు 2016లో నోట్ల రద్దు వంటి కఠిన నిర్ణయా న్ని కూడా మోదీ ప్రభుత్వం తీసుకుంది.ఆ నిర్ణయంపై అనేక చర్చలు,విమర్శలు జరిగాయి.అయితే ఒక విషయం మాత్రం స్పష్టం--- కఠినమైన నిరయాలు తీసుకోవడానికి రాజకీయ ధైర్యం కావాలి. 2017లో GST అమలులోకి వచ్చింది.వివిధ పన్నుల స్థానం లో దేశవ్యాప్తంగా ఒక సమగ్ర పన్ను వ్యవస్థను తీసుకురావడం ద్వారా ఆర్థిక వ్యవస్థను సరళీకృ తం చేయాలనే ప్రయత్నం జరిగిం ది.2019లో ఆర్టికల్ 370కు సంబంధించిన రాజ్యాంగ మార్పులు జరిగాయి. దశాబ్దాలుగా చర్చలో ఉన్న ఒక అంశంపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణానికి మార్గం సుగమమైన తర్వాత, 2020 లో భూమిపూజ కార్యక్రమంలో మోదీపాల్గొన్నారు ఇది కోట్లాది భారతీ యుల విశ్వా సంతో ముడిపడిన ఒక చారిత్రక ఘట్టం అని అన్నారు 2020లో ప్రపంచాన్ని కరోనా మహ మ్మారి కుదిపేసింది.భారతదేశం కూడా తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంది. ఆ సమయంలో దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం,పేదల కు ఆహార ధాన్యాల సరఫరా వం టి అనేక చర్యలు చేపట్టబడ్డాయి కష్టకాలంలో దేశాన్ని ముందుకు నడిపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది.ఆ బాధ్యతను ఎదు ర్కోవడంలో మోదీ ప్రభు త్వం తీసుకున్న నిర్ణయాలు భార తదేశ రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయంగా నిల చాయని తెలియజేశారు. 2023లో భారతదేశం G20అధ్య క్షతను చేపట్టింది.న్యూఢిల్లీలో జరిగిన G20 శిఖరాగ్ర సమావే శం ప్రపంచ వేదికపై భారతదేశ ప్రాధాన్యతను చాటిచెప్పిన ఒక ముఖ్యమైన సందర్భం.ఒకప్పు డు ప్రపంచం వైపు చూస్తూ భార తదేశం నిర్ణయాలు తీసుకునేది. ఈ రోజు ప్రపంచ దేశాలు భారత దేశం వైపు చూస్తున్నాయి అనే భావనను బలపరిచే దిశగా ఈ కాలంలోవిదేశాంగ విధానం ముం దుకు సాగింది.అదే సమయం లో ఆత్మనిర్భర్ భారత్ అనే ఆ లోచనను ముందుకు తీసుకెళ్లారు.భారతదేశం ఇతరులపై ఆధార పడే దేశంగా కాకుండా తనసామ ర్థ్యంపై నిలబడే దేశంగా ఎదగాలి అనేదిమోడీ ఉద్దేశంఅనిఅన్నారు 2024లో ప్రజలు మరోసారి తీర్పు ఇచ్చారు. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధా నమంత్రిగా బాధ్యతలు స్వీకరిం చారు.జవహర్లాల్ నెహ్రూ తర్వాత వరుసగా మూడు సార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేప ట్టిన నాయకుడిగా మోదీ నిలి చారు.ఇది ఒక చారిత్రక ఘట్టం. మనం గుర్తుంచుకోవాల్సిన విషయం ఒక్కటు ంది. మోదీ ప్రస్థానం కేవలం ఎన్నికల విజయాల ప్రస్థా నం కాదు.కష్టపడే తత్వం యొ క్క ప్రస్థానం. క్రమశిక్షణ యొక్క ప్రస్థానం.దేశభక్తి అనే ఆలోచన యొక్క ప్రస్థానం.ప్రజా సేవను రాజకీయాలకు కేంద్రంగా పెట్టా లనే ప్రయత్నం యొక్క ప్రస్థానం. అని అన్నారు. మన దేశం 2047 లో ఎలా ఉండాలి అభివృద్ధి చెం దిన భారత్ కావాలా ప్రపంచం లో అగ్రికంగా బలమైన దేశంగా ఎదగాలా యువతకు అవకాశా లు పెరగాలా రైతు ఆదాయం పెరగాలా మహిళలు మరింత సాధికారత సాధించాలా ప్రపంచ వేదికపై భారత్ మరింత బలమై న పాత్ర పోషించాలా.మనకు కావాల్సింది కేవలం ప్రభుత్వాలు కాదు దేశాన్ని ముందుకు నడిపిం చే సంకల్పం. అలాంటి సంకల్పం తోనే వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగు తోంది. బీజేపీ కార్యకర్తలుగామన బాధ్య త ఏమిటి కేవలం ఎన్నికల సమ యంలో జెండా పట్టుకోవడం కాదు.ప్రజల మధ్య ఉండాలి.ప్రజ ల సమస్యలు తెలుసుకోవాలి. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి.దేశంకోసం సమాజం కోసంపని చేయా లని అన్నారు. నరేంద్ర మోదీ 25 ఏళ్ల రాజకీయ ప్రస్థానం మనకు ఒక సందేశాన్ని ఇస్తోందిపరిస్థితులు ఎలా ఉన్నా లక్ష్యం స్పష్టంగా ఉంటే ముందు కు వెళ్లవచ్చు.విమర్శలు వచ్చిన దేశ ప్రయోజనం కోసం నిర్ణయా లు తీసుకునే ధైర్యం ఉండాలి.అవకాశాలు లేకపోయినా కష్ట పడే మనస్తత్వం ఉంటే అవకా శాలను సృష్టించుకోవచ్చు. అందుకే మోదీ 25 ఏళ్ల ప్రస్థానం కేవలం గతాన్ని గుర్తుచేసుకోవ డం కోసం కాదు.భవిష్యత్తు భార తదేశాన్ని నిర్మించడానికి మనకు స్ఫూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశే ఖర్ తుమ్మల మురళీధర్ రెడ్డి మాయ దశరథ జిల్లాఉపాధ్యక్షు లు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి పట్నం శ్రీనివాస్ గూడూరు నరో త్తం రెడ్డి జిల్లాప్రధాన కార్యదర్శి లు కొప్పుల యాదిరెడ్డి చందా మహేందర్ గుప్తా కాదురి అచ్చ య్య కార్యదర్శులు కామిటికారి కృష్ణ వైజయంతి మేడి కోటేష్ జిల్లా మీడియా కన్వీనర్ ఆకు తోట రామకృష్ణ కార్యాలయ కా ర్యదర్శి మంగు నరసింహా రావు పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమార్ వంగేటి సుచరిత స్వర్ణలత యాస్మిన్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర సీనియర్ నాయకులు దాసరి మల్లేశం పడమటి జగన్మోహన్ రెడ్డి సుర్వి శ్రీనివాస్ సుదగాని ఉదయ్ రాళ్ల బండి కృష్ణ చారి వివిధ మండలాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జలీల్ పుర అంగన్వాడి కేంద్రం లో 9వ రాష్ట్రీయ పోషణమాసం వారోత్సవాలు

**తెహెల్కా న్యూస్ భువనగిరి07-10-2026.**



పట్టణంలోని జలీల్ పుర అంగ న్వాడి సెంటర్లో 9 వ రాష్ట్రీయ పోషణ మాస వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోష కాలు ఉన్న ఆహారం ఎలా తయారు చేసి తినాలో వివరించారు. వార్డ్ కౌన్సిలర్ బురానుద్దీన్ మా ట్లాడ ుతూ. అంగన్వాడి సేవలను ప్రతి ఒక్కరూ వినియో గించుకో వాలని రక్తహీనత లేకుండామహి ళలు ఆరోగ్యంగా ఉండాలని గవ ర్నమెంట్ హాస్పిటల్ లో నార్మల్ డెలివరీ కావాలన్నారు. బాలామృతం చాలా పోషకాల తో కూడిన పౌడర్ పిల్లలకు తిని పియాలి అని అన్నారు. అంగన్వాడికి వెళ్లి బాలింతలు ఒక పూట భోజనం చేయాలి. ఈ కార్యక్రమంలో సూప ర్వైజర్ అన్వర్ ఉన్నిసా బేగం,అంగన్వాడి టీచర్ అనిత,ఆయామంగమ్మ తల్లులు పాల్గొన్నారు.




బంగారం ధరలు



manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

| | | | |
|---|---|---|---|
| 24 kt | ₹ | 1,49,560 | 10gms |
| 22 kt | ₹ | 1,37,100 | 10gms |
| SILVER | ₹ | 2,28,900 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888


## చదువుకు వయసుతో సంబంధం లేదు విద్యతోనే జీవితానికి వెలుగు

**-తోపుచర్లలో శాస్త్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వయోజన విద్యా కేంద్రం ప్రారంభం**

**తెహెల్కా న్యూస్ అక్టోబర్ 7, మాడుగులపల్లి:**





నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం తోపుచర్ల గ్రామంలో శాస్త్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా భారత్ వారి సహకారంతో వయో జన విద్యా కేంద్రాన్ని మంగళవారం రాత్రి ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమానికి నల్గొండ జిల్లా అదనపు ఎస్పీ రమేష్, మిర్యాలగూడ డీఎస్పీ జి.రవి ముఖ్య అతిథు లుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి శాస్త్రి ఫౌండేషన్ చైర్మన్ తీగల జాన్ శాస్త్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లా డుతూ చదువు ప్రతి ఒక్కరి హక్కు అని, చదువుకు వయసుతో ఎలాంటి సంబంధం లేదని అన్నారు. విద్యను అభ్యసించడం ద్వారా ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించ డంతో పాటు మోసాలకు గురికా కుండా, సమాజంలోని మూఢన మ్మకాలను అధిగమించే అవకాశం ఉంటుందని తెలిపారు. తమ పిల్లలు, మనవళ్లు, మనవరాళ్ల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే పెద్దలు కూడా చదువు కోవాలని సూచించారు.ఈ వయోజన విద్యా కేంద్రంలో సుమారు 80 మందికి పైగా నిరక్షరాస్యులు ఆసక్తితో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరికి ఏడాది పాటు వయోజన విద్యను అందించనున్నారు.కార్యక్రమంలో నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ జాన్‌బాబు, తోపుచర్ల సర్పంచ్ నన్నేబోయిన పార్వతీ రమేష్, ఉపసర్పంచ్ వల్లెపు నరేష్, వార్డు మెంబెర్ వల్లపుదాసు మానస విద్యా వాలంటీర్లు మీసాల నాగేందర్, బొప్పని వీరయ్య, సతీష్, ఉపేందర్, అశ్విని కరుణాకర్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## కొత్తగట్టు వద్ద ర్యాంపు నిర్మాణం చేపట్టాలి

**- గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి.**

**- అధికారులకు కలెక్టర్ చిత్ర మిశ్రా ఆదేశం.**



**తెహెల్కా న్యూస్ అక్టోబర్ 07 కరీంనగర్ ప్రతినిధి :**

కొత్తగట్టు స్టేజి వద్ద జాతీయ రహదారి నిర్మాణంతో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు రహదారిని సురక్షితంగా దాటేందుకు వీలుగా క్రాసింగ్ వద్ద ర్యాంపు నిర్మాణం చేపట్టాలని సూచించారు.కొత్తగట్టు వద్ద జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తమ గ్రామానికి వెళ్లేందుకు సరైన ర్యాంపు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. అండర్‌పాస్‌ల నుంచి గ్రామస్తులు సాఫీగా రాకపోకలు సాగించేలా ఒక వైపు ఇప్పటికే నిర్మించిన ర్యాంపుతో పాటు మరో వైపు కూడా ర్యాంపు నిర్మించాలని కోరారు. గ్రామస్తుల విజ్ఞప్తిపై స్పందించిన కలెక్టర్ చిత్రా మిశ్రా తన ఛాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు షర్మిల, జలకుమారి, జాతీయ రహదారి-563 ప్రాజెక్టు డైరెక్టర్ భరద్వాజ్ తదితర అధికారులతో కొత్తగట్టు వద్ద నెలకొన్న పరిస్థితిపై చర్చించారు.కొత్తగట్టు వద్ద ర్యాంపు లేకపోవడంతో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారు చేసిన విజ్ఞప్తి, సమస్యకు పరిష్కార మార్గాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రాసింగ్ వద్ద ర్యాంపు నిర్మాణానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని జాతీయ రహదారి అధికారులను ఆదేశించారు.

## ఘనంగా బిజెపి 'సంకల్ప సభ' 'సేవా జ్యోతి' కార్యక్రమం



తెహెల్కా న్యూస్ అక్టోబర్ 07 కరీంనగర్ ప్రతినిధి :

ప్రధాని మోదీ జన్మ దినోత్సవము, సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలోకరీంనగర్ లో 'సంకల్ప సభ' 'సేవా జ్యోతి' కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కేంద్ర మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రోగ్రాంలో భాగంగా ముందుగా కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్ నుండి హౌసింగ్ బోర్డ్ చౌరస్తా వరకు బీజేపీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చౌరస్తా వద్ద పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక స్క్రీన్ ద్వారా దేశ ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ల సందేశాన్ని వర్చువల్ బీజేపీ శ్రేణులు ఆసక్తిగా వీక్షించారు. పార్టీ భవిష్యత్తు కార్యా చరణ పై ప్రధాని మోడీ చేసిన సూచనలను పార్టీ శ్రేణులు ఆలకించారు. 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించి, దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కరీంనగర్ బిజెపి ఇన్చార్జి , రాష్ట్ర నాయకులు శాంతికుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, సీనియర్ నాయ కులు గుజ్జ శ్రీనివాసరావు, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, వివిధ మోర్చాల అధ్యక్షులు సంఘ నరేష్, నిర్మల రెడ్డి, శ్రీనివాస్ నాయక్, బత్తుల లక్ష్మీనారాయణ, ఆకుల రాజేందర్, మోతే గంగారెడ్డి లతోపాటు కార్పొరేటర్లు, జోన్, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైరాలో అభి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభం

తెహెల్కా న్యూస్ ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 7




వైరా రింగ్ రోడ్డు సెంటర్లో అభి పేరుతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ని ప్రారం భించారు. రుచికరమైన ఫాస్ట్ ఫుడ్ తమ వద్ద దొరుకు తుందని నిర్వా హకులు చెప్పారు. నూడిల్స్, ఎగ్ ఫ్రైడ్ రైస్, చికెన్ బిర్యాని, చైనీస్ వెరైటీ ఫుడ్స్ తమ ప్రత్యేకతగా తెలిపారు. బుధవారం ప్రారంభించిన అభి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కి నిర్వాహకుల ఆహ్వానం మేరకు అతిథిలుగా తెలంగాణ ఉద్యమకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు జగదీష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పమ్మి అశోక్, వైరా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, వినోద్, దీర్ఘకాలిక హోటల్ వ్యాపారి భోగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు అనంతరం క్రైస్తవ మత పెద్దలు ప్రార్థనలు నిర్వహించి దేవుని దీవెనలు అందించారు.

## పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌లో సత్తా చాటిన కరీంనగర్ పోలీసులు



తెహెల్కా న్యూస్అక్టోబర్ 07 కరీంనగర్ ప్రతినిధి :

తెలంగాణ 5వ పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్--2026లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 16 పతకాలు సాధించారు. ఇందులో 9 బంగారు, 4 వెండి, 3 కాంస్య పతకాలు సాధించినట్లు క్రీడా ఫలితాల వివరాల్లో పేర్కొన్నారు. మహిళల విభాగంలో ఏసీపీ మాధవి టేబుల్ టెన్నిస్‌లో ఓపెన్ సింగిల్స్, 40+ సింగిల్స్, ఓపెన్ డబుల్స్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించారు. బ్యాడ్మింటన్‌లో 50+ సింగిల్స్‌లో బంగారు, మిక్స్‌డ్ డబుల్స్ 40+ విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ స్వప్న టేబుల్ టెన్నిస్‌లో 40+ డబుల్స్, ఓపెన్ డబుల్స్ విభాగాల్లో బంగారు పతకాలు, ఓపెన్ సింగిల్స్‌లో వెండి పతకం సాధించారు. బ్యాడ్మింటన్ 40+ డబుల్స్‌లోనూ బంగారు పతకం కైవసం చేసుకున్నారు. ఏఎస్ఐ పి.ఉమారాణి టేబుల్ టెన్నిస్‌లో 40+ డబుల్స్‌లో బంగారు, 40+ సింగిల్స్, 50+ మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో వెండి, 50ం సింగి ల్స్‌లో కాంస్య పతకాలు సాధించారు. బ్యాడ్మింటన్‌లో 50+ మిక్స్‌డ్ డబుల్స్, 40+ డబుల్స్, 50+ సింగిల్స్ విభాగాల్లో బంగారు పతకాలు గెలుచు కున్నారు. హెచ్‌సీ సంజయ్ టేబుల్ టెన్నిస్ 50+ మిక్స్‌డ్ డబు ల్స్‌లో వెండి, బ్యాడ్మింటన్ 40+ మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం సాధించగా, ఏఎస్ఐ సత్తయ్య బ్యాడ్మింటన్ 50+ మిక్స్‌డ్ డబుల్స్‌లో బంగారు పతకం సాధించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు గుర్తింపు తీసుకువచ్చిన అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటడం అభినందనీయమని పేర్కొన్నారు.

# దళితులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన ఘనత కేసీఆర్‌దే

-అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం ముందుకు సాగాలి:ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.

ఎల్బీనగర్,అక్టోబర్ 07,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



దళితులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి వారి అభ్యున్నతికి కృషి చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు కేసీఆర్ దేనని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.నాగోల్ డివిజన్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ నాయకత్వంలో దళిత బంధు పథకం ద్వారా మరింత పెద్ద సంఖ్యలో అర్హులైన దళితులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు స్థానంలో ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పి దళితులను మోసం చేసిందని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి విమర్శించారు.ఎల్బీనగర్ నియోజకవర్గంలో దళితులంతా ఐక్యంగా ఉండి ముందడుగు వేస్తున్నారని, ప్రతి ఒక్కరికీ అండు బాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం నాయకులు గోల్కొండ మైసయ్య, మల్లెపాక యాదగిరి, ఉమామహేశ్వర్, పార్షపు శ్రీధర్, మద్దెల నర్సింహ, రుద్రల స్వామి, కడారి పెంటయ్య, రెడ్డి మాల పెద్ద కృష్ణ, స్లైలాబ్, కోదండ సురేష్, కొత్తపేట ప్రభాకర్, రాజేందర్, దప్పు వినోద్, కటేపక రవి, చెంగల్ చంద్ర మోహన్, కొంగర మహేష్, గౌరీశంకర్, సంగిపేట నరేష్, గోపి మధు, జలేందర్, నరేష్, శ్రీనివాస్, ఏర్పుల గాలయ్య, ఏర్పుల యాదయ్య, మహిళా నాయకులు అనిత, పద్మ, విజయలక్ష్మి, నిర్మల, జ్యోతి, రేణుక, లక్ష్మి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# కోట్లాది భారతీయుల నమ్మకం, ఆయన నాయకత్వం

-నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం, సుపరిపాలన ఒక చారిత్రాత్మక ప్రస్థానం

- బీజేపీ సీనియర్ నాయకులు చింతల సురేందర్ యాదవ్.

ఎల్బీనగర్,అక్టోబర్ 07,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "ప్రజాసేవ ద్వారా దేశసేవ" అనే స్ఫూర్తితో ప్రజా జీవితంలో 25 ఏళ్ల అచంచలమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్య క్రమాల్లో భాగంగా దిల్‌సుఖ్‌నగర్‌లోని భాగ్యశ్రీ కన్వెన్షన్ హాల్‌లో వికసిత్ భారత్ సంకల్ప సభ' మరియు 'సేవా జ్యోతి యాత్ర' కార్యక్రమాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భాగ్యశ్రీ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయ కులు, కార్యకర్తలతో కలిసి బీజేపీ సీనియర్ నాయ కులు చింతల సురేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం కేవలం పదవుల ప్రస్థానం కాదని, కోట్లాది భారతీయుల నమ్మకాన్ని గెలుచుకున్న నిరంతర సేవా యజ్ఞమని అన్నారు. ప్రజా సంక్షేమం, దేశ అభివృద్ధి, సుపరిపాలన, జాతీయ ప్రయోజనాలే లక్ష్యంగా మోదీ సాగించిన 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానం భారతదేశ చరిత్రలో ఒక చారిత్రాత్మక అధ్యాయంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. గుజ రాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన ఆయన ప్రజా సేవా ప్రస్థానం, అనంతరం భారత ప్రధానమంత్రిగా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న నాయకత్వం వరకు కొనసాగడం ఆయన అంకిత భావానికి, దేశం పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో, దేశంలోని ప్రతి పౌరుడికి సంక్షేమ ఫలాలు అందించడంలో, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో సేవా భావంతో ముందుకు సాగడంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న మార్గద ర్శకత్వం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, కార్మికులు, మధ్య తరగతి ప్రజలు సహా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశ ప్రగతికి బలమైన పునాదులు వేస్తున్నాయని అన్నారు. 'సబ్‌కా సాథ్ -- సబ్‌కా వికాస్ -- సబ్‌కా విశ్వాస్ -- సబ్‌కా ప్రయాస్'అనే స్ఫూర్తితో ప్రతి వర్గాన్ని అభివృద్ధి పథంలో భాగస్వామ్యం చేస్తూ వికసిత్ భారత్ నిర్మాణం వైపు దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా జీవితం బీజేపీ కార్యకర్తలకు, యువతకు, ప్రజాసేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదా యకమని అన్నారు. దేశ ప్రగతి కోసం అంకిత భావంతో పనిచేస్తున్న ఈ మహాయజ్ఞంలో భాగస్వా ములు కావడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. వికసిత్ భారత్ నిర్మాణం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి భారతీయుడి భాగస్వా మ్యంతోనే ఈ మహాసంకల్పం సాకారం అవుతుందని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం 'సేవా జ్యోతి యాత్ర'లో భాగంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భాగ్యశ్రీ కన్వెన్షన్ హాల్ నుంచి శివాజీ చౌరస్తా వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న ఈ ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ర్యాలీ సందర్భంగా భారత్ మాతాకీ జై, వందేమాతరం, జై బీజేపీ, జయహో నరేంద్ర మోదీ నినాదాలతో దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతం మార్మోగింది. మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని కొనియాడుతూ, వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు, కార్యకర్తలు సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయ కులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల ప్రతినిధులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జెవివి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి: జిల్లా కన్వీనర్ - వైవి

కోదాడ/నడిగూడెం, అక్టోబర్ 07 (తెహెల్కా న్యూస్):-



అక్టోబర్ 10,11 తేదీలలో హైదరాబాద్ లో జరుగు ఆరవ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభలను విజయ వంతం చేయాలని, సూర్యాపేట జిల్లా సోషల్ మీడి యా కన్వీనర్ ఏనుగుల వీరాంజనేయులు కోరారు ఈ మహాసభలకు జనవిజ్ఞాన వేదిక ఆల్ ఇండియా రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని గత కార్యక్ర మాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలు రూపొం దించుకోనున్నట్లు వీరాంజనేయులు తెలిపారు ఎంపిక చేసిన ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక అనేది ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడానికి మరియు మూఢన మ్మకాలను అరికట్టడానికి కృషి చేస్తున్న ఒక ప్రముఖ సైన్స్ ప్రచార సంస్థ.

-ఈ సంస్థ నిర్వహించే ముఖ్యమైన కార్యక్రమాలు, కార్యకలాపాలు:

విద్యా, విద్యార్థుల కార్యక్రమాలు చెకుముకి సైన్స్ సంబరాలు: పాఠశాల విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సైన్స్ క్విజ్ పోటీలు -ప్రదర్శనలు నిర్వహిస్తారు. చెకుముకి సైన్స్ మాసపత్రిక: పిల్లలలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ప్రముఖ సైన్స్ పత్రికను ప్రచురిస్తుంది. సైన్స్ ప్రయోగాల పోటీలు: ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ మార్గాల్లో విద్యార్థులకు సైన్స్ మోడల్స్, ప్రయోగాల వీడియో పోటీలు నిర్వహి స్తుంది. మూఢనమ్మకాల నిర్మూలన, అవగాహన చేతబడులు, బాబాల మోసాల బట్టబయలు: మం త్రాలు, తంత్రాలు, బాబాల పాచికలు , అద్భుతాల వెనుక ఉన్న విజ్ఞానాన్ని (మేజిక్ వెనుక సైన్స్) ప్రజలకు ప్రదర్శించి మూఢనమ్మకాలను అరికడు తుంది. ఖగోళ విజ్ఞాన ప్రచారం: గ్రహణాలు, తోకచు క్కలు వంటి ఖగోళ వింతలపై ఉన్న అపోహలను తొలగించి, టెలిస్కోప్‌ల ద్వారా ప్రజలకు వాటిని వీక్షించే అవకాశం కల్పిస్తుందనీ. సామాజిక , ఆరోగ్య చైతన్య కార్యక్రమాలు సాంస్కృతిక కళాయాత్రలు: నాటకాలు, వీధి నాటకాలు, పాటలు మరియు కళా రూపాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, అక్షరాస్యత మరియు సామాజిక అంశాలపై ప్రచారం చేస్తుందనీ. ప్రజా ఆరోగ్యం, పర్యావరణం: ఉచిత వైద్య శిబిరాలు, మూలికా వైద్యంపై అవగాహన, మరియు ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణపై సదస్సులు నిర్వహిస్తుంది. అక్షరాస్యత, సారా వ్యతిరేక ఉద్యమాలు: గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత పెంపు, సారా వ్యతిరేక పోరా టాల్లో కీలక పాత్ర పోషించింది. . సెమినార్లు , ప్రచు రణలు వర్తమాన సామాజిక, సైన్స్, వ్యవసాయ, ఆర్థిక అంశాలపై నిపుణులతో సెమినార్లు, వెబ్‌నార్లు నిర్వహిస్తుందనీ. సామాన్యులకు సైన్స్ సులభంగా అర్థమయ్యేలా పుస్తకాలు, కరపత్రాలను ప్రచురి స్తుందనీ వీరాంజనేయులు తెలిపారు

# బిజినెస్

## పెరిగిన రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350 ధర ఇప్పుడు ఎంతంటే?



రాయల్ ఎన్‌ఫీల్డ్ క్లాసిక్ 350 కొనాలనుకునే వారికి కంపెనీ షాకిచ్చింది. ఈ బైక్ ధరలను తాజాగా పెంచింది. అన్ని 9 రంగుల వేరియంట్లపై ఈ పెంపు వర్తిస్తుంది. గరిష్ఠంగా రూ.2,000 వరకు ధర పెరిగింది.ధర పెరిగినా బైక్‌లో ఎలాంటి మార్పులు చేయలేదు. క్లాసిక్ 350లో 349 సీసీ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఉంటుంది. ఇది 20.2 హెచ్‌పీ శక్తిని, 27 ఎన్‌ఎం టార్క్‌ను అందిస్తుంది. 5-స్పీడ్ గేర్‌బాక్స్‌తో వస్తుంది.2026లో చేసిన అప్‌డేట్‌లో భాగంగా డ్యూయల్ ఛానల్ ఏబీఎస్ వేరియంట్లకు అసిస్ట్-స్లిప్పర్ క్లచ్, యూఎస్‌బీ టైప్-సీ ఛార్జింగ్ సదుపాయం ఇచ్చారు. బేస్ వేరియంట్ రెడ్డిచ్ రెడ్‌లో మాత్రం ఈ రెండు ఫీచర్లు లేవు.తాజా ధరల ప్రకారం రెడ్డిచ్ రెడ్ ధర రూ.1.89 లక్షలుగా ఉంది. మద్రాస్ రెడ్ రూ.1.96 లక్షలు, మెడాలియన్ బ్రాంజ్ రూ.2.01 లక్షలు. కమాండో శాండ్, గూర్ఖా ఎడిషన్ ధర రూ.2.12 లక్షలుగా ఉంది.గన్ గ్రే, స్టెల్త్ బ్లాక్ వేరియంట్ల ధర రూ.2.21 లక్షలకు చేరింది. ఎమరాల్డ్, సిగ్నేచర్ వైట్ వేరియంట్ల ధర రూ.2.26 లక్షలకు పెరిగింది. ఆగస్టు మధ్యలో వచ్చిన గూర్ఖా ఎడిషన్‌పై దాదాపు రూ.1,000 పెంపు ఉంది. ఎమరాల్డ్, సిగ్నేచర్ వైట్‌పై రూ.2,000 పెంచారు.ఇదే సమయంలో ఈ బైక్‌కు పోటీగా కొత్త మోడళ్లు మార్కెట్లోకి వస్తున్నాయి. ట్రయంఫ్ ఇటీవల బాన్నెవిల్ టీ4ను రూ.2.55 లక్షల ఎక్స్-షోరూమ్ ధరతో తీసుకొచ్చింది. ఇందులో 350 సీసీ ఇంజిన్ ఉంటుంది. బాన్నెవిల్ టీ40 ధర రూ.2.80 లక్షలుగా ఉంది. హోండా సీబీ350 కూడా క్లాసిక్ 350కు ప్రధాన పోటీదారుగా ఉంది.

## పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్బీఐ కీలక నిర్ణయం.. షెడ్యూల్డ్ బ్యాంకుల జాబితా నుంచి తొలగింపు

ఫిన్‌టెక్ దిగ్గజం పేటీఎం అనుబంధ సంస్థ 'పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్' (పీపీబీఎల్)ను షెడ్యూల్డ్ బ్యాంకుల జాబితా నుంచి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తొలగించింది. ఈ ఏడాది ప్రారంభంలోనే పీపీబీఎల్ బ్యాంకింగ్ లైసెన్స్‌ను రద్దు చేసిన నేపథ్యంలో, తాజా నిర్ణయం దాని నియంత్రణ హోదా మార్పును అధికారికంగా ధ్రువీకరించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం-1934లోని రెండో షెడ్యూల్ నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌ను మినహాయించినట్లు ఆర్బీఐ ఒక నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. సాధారణంగా షెడ్యూల్డ్ బ్యాంకు లుగా గుర్తింపు పొందిన బ్యాంకుల వివరాలు ఈ జాబితాలో ఉంటాయి. జూలై 31న జారీ చేసిన ఈ నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 7న గెజిట్ ఆఫ్ ఇండియాలో ప్రచురించారు.నియంత్రణ నిబంధ నలను పదేపదే ఉల్లంఘిస్తు ండటంతో, ఈ ఏడాది ఏప్రిల్‌లోనే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌ను ఆర్బీఐ రద్దు చేసింది. సంస్థ కార్యకలాపాలు డిపాజిటర్ల ప్రయోజనాలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆ సమయంలో కేంద్ర బ్యాంకు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.గత కొన్నేళ్లుగా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఆర్బీఐ నిశిత పర్యవేక్షణలో కొనసాగుతోంది. 2022 మార్చిలో పలు లోపాలను గుర్తించిన ఆర్బీఐ, కొత్త కస్టమర్లను చేర్చుకోకుండా బ్యాంకుపై నిషేధం విధించింది. సమగ్ర ఐటీ ఆడిట్ కోసం స్వతంత్ర సంస్థను నియమించాలని ఆదేశించింది. అయిన ప్పటికీ నిబంధనల ఉల్లంఘనలు కొనసాగడంతో, ఈ ఏడాది ప్రారంభంలో కస్టమర్ ఖాతాలు, వాలెట్లు, ప్రీపెయిడ్ సాధనాల్లో కొత్త డిపాజిట్లు, టాప్-అప్‌లను స్వీకరించకుండా పూర్తిస్థాయిలో ఆంక్షలు విధించింది.విజయ్ శేఖర్ శర్మ ప్రమోట్




చేసిన పేటీఎంకు ఇది అనుబంధ సంస్థ. వరుస నియంత్రణ చర్యలు, కార్యాచరణ ఆంక్షల నేపథ్యంలో ఈ బ్యాంక్ చివరకు తన లైసెన్స్‌ను కోల్పోయింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌ను మూసివేయాలని ఢిల్లీ హైకోర్టు సైతం ఆదేశించడంతో దాని కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. తాజాగా వెలువడిన నోటిఫికేషన్‌తో ఈ ప్రక్రియ అధికారికంగా పూర్తయింది.

## డిసెంబర్‌లో మరోసారి రెపో రేటు పెంపు ఉండొచ్చు: ఎస్‌బీఐ రీసెర్చ్

రాబోయే డిసెంబర్ ద్రవ్య పరపతి సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు (0.50 శాతం) పెంచే అవకాశం ఉందని ఎస్‌బీఐ రీసెర్చ్ తన తాజా నివేదికలో అంచనా వేసింది. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అనిశ్చితంగా ఉన్న అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ 'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చని బుధవారం విడుదల చేసిన ఈ నివేదిక పేర్కొంది.వడ్డీ రేట్లను విడతలవారీగా స్వల్పంగా పెంచడం కంటే, ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడమే సమంజసమని ఎస్‌బీఐ గ్రూప్ చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్ అభిప్రాయపడ్డారు. డిసెంబర్ నాటికి రెపో రేటును 6 శాతానికి చేర్చడమే సరైన మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి, 5.50 శాతానికి చేర్చిన సంగతి విదితమే.ఆర్‌బీఐ తన వైఖరిని మార్చుకుందని ఎస్‌బీఐ రీసెర్చ్ విశ్లేషించింది. గతంలో పరిస్థితులను కేవలం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్న ఆర్‌బీఐ, అక్టోబర్ పాలసీలో మాత్రం ద్రవ్యోల్బణం కట్టడిపై తన కఠిన వైఖరిని స్పష్టంగా ప్రదర్శించిందని తెలిపింది. వృద్ధి, ద్రవ్యోల్బణం అంచనాలను కూడా ఆర్‌బీఐ సవరించింది. 2027 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాను 7.1 శాతానికి, సీపీఐ ద్రవ్యోల్బణం అంచనాను 5.20 శాతానికి పెంచింది. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.5 శాతానికి చేరవచ్చని ఎస్‌బీఐ అంచనా వేస్తోంది. చారిత్రక పరిణామాలను



పరిశీలిస్తే, ద్రవ్యోల్బణం తీవ్రతకు అనుగుణంగానే ఆర్‌బీఐ రెపో రేటు పెంపు ఉంటుందని నివేదిక గుర్తుచేసింది. ప్రస్తుత అంచనాల ప్రకారం, 2026 నవంబర్ నాటికి ద్రవ్యోల్బణం 6.8 శాతానికి చేరితే, రెపో రేటును 6 శాతం వరకు పెంచే అవకాశం ఉందని నివేదిక వెల్లడించింది.

# స్మృతి మంధానకు కెప్టెన్సీ హర్మన్‌ప్రీత్ స్పందన ఇదే!

భారత మహిళల క్రికెట్ జట్టు సురక్షితమైన చేతుల్లోనే ఉందని, కొత్త కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన స్మృతి మంధాన జట్టును విజయపథంలో ముందుకు నడిపిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని మాజీ సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ పేర్కొంది. దశాబ్దానికి పైగా జట్టును నడిపించిన తాను ఇప్పుడు కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నానని, స్మృతికి తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె స్పష్టం చేసింది. సుదీర్ఘకాలంగా స్మృతితో తనకు ఉన్న అనుబంధం, అవగాహన జట్టుకు మరింత మేలు చేస్తుందని హర్మన్‌ప్రీత్ అభిప్రాయపడింది.అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నట్లు హర్మన్‌ప్రీత్ ప్రకటించిన విషయం తెలిసిందే. 2012లో తొలిసారి పగ్గాలు చేపట్టిన ఆమె, తన నాయకత్వంలో జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించింది. ఇటీవల జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం గెలిచిన తర్వాత ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ నిర్ణయం వెనుక ఏదో ఒక టోర్నమెంట్ ఫలితం కారణం కాదని, చాలా కాలంగా ఆలోచించి తీసుకున్న వ్యక్తిగత నిర్ణయమని ఆమె స్పష్టం చేసింది.ఐఏఎన్ఎస్‌తో ప్రత్యేకంగా మాట్లాడుతూ హర్మన్‌ప్రీత్ తన మనసులోని మాటలను పంచుకుంది. "దశాబ్దానికి పైగా కెప్టెన్సీ బాధ్యతను గౌరవంగా భావించాను. జట్టు ప్రయోజ నాలకే ఎప్పుడూ పెద్దపీట వేశాను. ఇప్పుడు నా ఆటను మరింత ఎక్కువగా ఆస్వాదించాల నుకుంటు న్నాను. నా బ్యాటింగ్‌పై దృష్టి పెట్టడంతో పాటు, కుటుంబం, స్నేహితులతో గడిపేందుకు సమయం కేటాయించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాను. అయితే, ఒక సీనియర్ ప్లేయర్‌గా, మెంటార్‌గా నా అనుభవంతో జట్టుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అని వివరించింది.కొత్త కెప్టెన్ స్మృతి మంధానతో తనకున్న బంధం గురించి మాట్లాడుతూ, "నేను, స్మృతి మా కెరీర్‌లో కీలక దశలను కలిసే



చూశాం. ట్రైనింగ్ నుంచి వీడియో గేమ్స్ ఆడే వరకు ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. మా మధ్య బలమైన అవగాహన ఉంది. ఇప్పుడు ఆమె కెప్టెన్సీలో నా పూర్తి సహకారం అందిస్తాను. మేమిద్దరం కలిసి ఈ జట్టును నిర్మించాం. కాబట్టి మా మధ్య ఉన్న నమ్మకం, శక్తి అలాగే కొనసాగుతుందని నేను కచ్చితంగా చెప్పగలను" అని హర్మన్‌ప్రీత్ వెల్లడిం చింది. కెప్టెన్సీ వల్ల తన వ్యక్తిగత బ్యాటింగ్‌పై ప్రభా వం పడిందా అన్న ప్రశ్నకు, "కెప్టెన్‌గా కొన్నిసార్లు వ్యక్తిగత లక్ష్యాలను పక్కన పెట్టాల్సి వస్తుంది. జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. నా బ్యాటింగ్‌ను ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు, కానీ ఇప్పుడు మరింత స్వేచ్ఛగా, స్పష్టతతో నా పాత్రను నిర్వర్తించాల నుకుంటున్నాను" అని బదులిచ్చింది. వన్డే ప్రపం చకప్ గెలవాలన్న తన చిరకాల కల నెరవేరిందని, అందుకే ఎలాంటి విచారం లేకుండా సంతృప్తిగా బాధ్యతల నుంచి తప్పుకుంటున్నానని హర్మన్‌ప్రీత్ తెలిపింది. భవిష్యత్ ప్రణాళికల గురించి చెబుతూ, "కెప్టెన్సీ బాధ్యత ముగిసింది, కానీ ఒక క్రికెటర్‌గా నా ప్రయాణం కొనసాగుతుంది. నాలో నాయకత్వ లక్షణాలు ఎప్పటికీ ఉంటాయి. దేశం కోసం మరిన్ని ట్రోఫీలు గెలవాలన్న ఆకలి ఇంకా తీరలేదు. అభి మానుల ప్రేమ, మద్దతుతో నా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. జట్టుకు అవసం మైనప్పుడు బంతితోనూ రాణించ డానికి నేను సిద్ధం గా ఉన్నాను" అని హర్మన్‌ప్రీత్ కౌర్ తన సంకల్పాన్ని స్పష్టం చేశారు.

# స్పోర్ట్స్

## 'చరిత్ర మిమ్మల్ని గుర్తుంచుకుంటుంది'.. అగార్కర్‌కు గంభీర్ ఎమోషనల్ మెసేజ్



టీమిండియా మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఘనంగా వీడ్కోలు పలికాడు. అగార్కర్ హయాంలో భారత జట్టు మూడు ఐసీసీ ట్రోఫీలు గెలవడాన్ని గుర్తు చేసుకున్న గంభీర్.. భవిష్యత్తులో చరిత్ర అతడిని మరింత గొప్పగా గుర్తుంచుకుంటుందని పేర్కొన్నాడు."అజిత్ భాయ్.. మీతో కలిసి పనిచేయడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా. మీ హయాంలో సాధించిన మూడు ఐసీసీ ట్రోఫీలే మీ నమ్మకానికి నిదర్శనం. ఎప్పుడూ జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారు. చరిత్ర మిమ్మల్ని మరింత గొప్పగా గుర్తుంచుకుంటుంది. ధన్యవాదాలు. మీ భవిష్యత్తుకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని గంభీర్ 'ఎక్స్'లో పోస్టు చేశాడు.2023 జులైలో అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతడి హయాంలో భారత్ 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ఆ తర్వాత 2024 టీ20 ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2026 టీ20 ప్రపంచకప్ సాధించింది. వెస్టిండీస్‌తో జరుగుతున్న పరిమిత ఓవర్ల సిరీస్‌కు జట్లను ఎంపిక చేయడం అగార్కర్ చేపట్టిన చివరి బాధ్యతగా నిలిచింది.అగార్కర్ పదవీకాలం మంగళవారంతో అధికారికంగా ముగిసింది. ఖాళీ అయిన సెలెక్టర్ స్థానాన్ని భర్తీ చేసేందుకు బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వానించింది. ప్రస్తుతం మాజీ భారత స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా తాత్కాలిక చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20లు, భారత్-ఏ జట్టుకు సంబంధించిన మూడు మ్యాచ్‌ల కోసం జట్ల ఎంపికలో అతడు పాల్గొన్నాడు. సెలెక్షన్ ప్యానెల్‌లో ఓజాతో పాటు శివసుందర్ దాస్, అజయ్ రాత్రా, ఆర్పీ సింగ్ ఉన్నారు.

# రాజకీయాల్లోకి నటుడు ధనుష్.. 'తమిళగ ఎళుచ్చి కళగం' పేరుతో కొత్త పార్టీ?





తమిళనాడు రాజకీయాలు మరోసారి సినీ గ్లామర్‌తో వేడెక్కుతున్నాయి. సూపర్‌స్టార్ విజయ్ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి అయిన తర్వాత, ఇప్పుడు మరో ప్రముఖ నటుడు ధనుష్ రాజకీయ ప్రవేశానికి సిద్ధమవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. 'తమిళగ ఎళుచ్చి కళగం' (తమిళనాడు పురోగమన పార్టీ) పేరుతో ఆయన కొత్త పార్టీని ప్రారంభించనున్నారని చెన్నై వర్గాలు పేర్కొంటున్నాయి.తమిళ మీడియా కథనాల ప్రకారం.. ధనుష్ తన పార్టీ పేరును భారత ఎన్నికల సంఘం వద్ద రిజిస్టర్ చేయించినట్లు తెలుస్తోంది. దీనిపై ఆయన త్వరలోనే అధికారిక ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయని సన్నిహితులు చెబుతున్నారు. గత కొన్ని నెలలుగా ధనుష్ తన అభిమాన సంఘాలను బలోపేతం చేయడం, వాటిని సామాజిక సేవా కార్యక్రమాల వైపు నడిపించడం వంటి చర్యలు ఈ వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. ఇటీవల ఆయన ఫ్యాన్ క్లబ్స్ కోసం ప్రత్యేక జెండాను కూడా ఆవిష్కరించారు.ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ అద్భుత విజయం సాధించి, దశాబ్దాలుగా పాతుకుపోయిన డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలను ప్రతిపక్షానికి పరిమితం చేసింది. ఈ అనూహ్య రాజకీయ మార్పుల నేపథ్యంలో ధనుష్ కూడా రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నట్లు ఊహాగానాలు వెలువడు తున్నాయి. అయితే, పార్టీ పేరు రిజిస్ట్రేషన్, రాజకీయ ప్రవేశంపై ధనుష్ లేదా ఆయన ప్రతినిధుల నుంచి ఎలాంటి అధికారిక ధ్రువీకరణ రాలేదు. ప్రస్తుతం ఈ వార్తలన్నీ మీడియా వర్గాల సమాచారం ఆధారంగానే ప్రచారంలో ఉన్నాయి. దీనిపై పూర్తి స్పష్టత రావాలంటే ధనుష్ అధికారిక ప్రకటన చేసే వరకు వేచి చూడాల్సిందే.

# బిగ్‌బాస్ ఫేమ్ అర్చనా గౌతమ్ కేఫ్‌లో దొంగతనం



"బిగ్ బాస్ 16" రియాలిటీ షోతో పాప్యులర్ అయిన నటి, మోడల్ అర్చనా గౌతమ్ ముంబైలో నడుపుతున్న కేఫ్‌లో దొంగతనం జరిగింది. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. కేఫ్‌లోకి చొరబడిన దొంగ క్యాష్ కౌంటర్‌ను ఎత్తుకెళ్లాడు. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను అర్చన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు."ముంబైలోని నా కేఫ్‌లో జరిగిన ఈ దొంగతనం సీసీటీవీ ఫుటేజ్‌ను మీతో పంచుకుంటున్నాను. మీరందరూ కూడా అప్రమత్తంగా ఉండి, మీ ఇళ్లు, వ్యాపారాల భద్రతపై దృష్టి పెట్టండి" అని ఆమె తన పోస్టులో కోరారు. "చాలా ఇష్టంతో, కష్టపడి నా పొదుపు మొత్తంతో ఈ కేఫ్‌ను నిర్మించుకున్నాను. ప్రతి చిన్న వస్తువును నేనే దగ్గరుండి సమకూర్చుకున్నాను. కానీ ఒక దొంగ నా కేఫ్‌లోకి చొరబడి మొత్తం క్యాష్ కౌంటర్‌నే ఎత్తుకెళ్లాడు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.ఈ ఘటనపై తాను ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు అర్చన తెలిపారు. "ముంబై నాకు ఎప్పుడూ సురక్షితమైన నగరంగానే అనిపించింది. అందుకే ఈ ఘటన నన్ను మరింత బాధకు గురిచేసింది. దయచేసి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండండి, మీ చుట్టూ ఉన్న భద్రతపై శ్రద్ధ వహించండి" అని ఆమె విజ్ఞప్తి చేసింది. ముంబైలో తనకే ఇలా జరగడం నమ్మలేకపోతున్నానని పేర్కొంది. అర్చనా గౌతమ్ 2025 అక్టోబర్‌లో ఈ కేఫ్‌ను ప్రారంభించి ఫుడ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టింది. గతంలో ఆమె "సెలబ్రిటీ మాస్టర్‌చెఫ్ ఇండియా" షోలో పాల్గొని వంటపై తనకున్న ఆసక్తిని ప్రదర్శించింది. 'బిగ్ బాస్ 16'తో భారీగా పాప్యులారిటీ సంపాదించిన అర్చన, ఆ తర్వాత "ఖత్రోన్ కే ఖిలాడీ 13" వంటి రియాలిటీ షోలలో కూడా కనిపించింది.

## రెండోసారి తల్లిదండ్రులు కాబోతున్న కియారా, సిద్ధార్థ్

బాలీవుడ్ స్టార్ జంట కియారా అద్వానీ, సిద్ధార్థ్ మల్హోత్రా తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. తాము రెండోసారి తల్లిదండ్రులు కాబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తమ కుమార్తె సారాయా చేతులతో పాటు, తమ చేతులను కలిపి ఉంచి, మధ్యలో ఓ జత చిన్నారి బూట్లను పట్టుకున్న అందమైన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు."మరోసారి గొప్ప బహుమతితో మేం ఆశీర్వదించబడ్డాం. మా హృదయాలు ప్రేమ, కృతజ్ఞతతో నిండిపో యాయి" అని ఈ పోస్ట్‌కు క్యాప్షన్ జోడించారు. వీరి మొదటి గర్భం గురించి ప్రకటించినప్పుడు కూడా ఇలాంటి ఫొటోనే పంచుకోవడం విశేషం. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అయింది.2021లో వచ్చిన 'షేర్షా' సినిమా షూటింగ్ సమయంలో ప్రేమలో పడిన కియారా, సిద్ధార్థ్ 2023 ఫిబ్రవరిలో రాజస్థాన్‌లో ఘనంగా వివాహం చేసుకున్నారు. వీరికి 2025 జూలై 15న మొదటి సంతానంగా కుమార్తె సారాయా మల్హోత్రా జన్మించింది. మరోవైపు, ఈ వార్త తెలియగానే చిత్ర పరిశ్రమ నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఫిల్మ్‌మేకర్ కరణ్ జోహార్ "లవ్ లవ్ యూ" అని కామెంట్ చేయగా... నటులు కరీనా కపూర్ ఖాన్, అతియా శెట్టి, భూమి పెడ్నేకర్, డిజైనర్ మనీష్ మల్హోత్రా వంటి ప్రముఖులు ఈ జంటకు అభినందనలు తెలిపారు.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com